అనాథ శిశు గృహంకు సామాగ్రి అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి ఎల్ఐసి శాఖ సిబ్బంది స్థానిక మహిళా ప్రాంగణంలోని శిశుగృహానికి చిన్న పిల్లల కోసం పాలపొడి డబ్బాలు, డైపర్స్, రెండు బియ్యం బస్తాలు మొదలగు సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో శాఖాధిపతి మారుతి రావు మాట్లాడుతూ.. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంతమంచి సేవా కార్యక్రమాన్ని సిబ్బంది చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సతీష్ మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పుల్లూరి ప్రకాష్ మాట్లాడుతూ..ఎల్ఐసి సిబ్బంది ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నదని, మహిళా సిబ్బంది చాలా సేవాభావంతో ఉంటారన్నారు. అనంతరం శిశుగృహ సిబ్బంది ఎల్ఐసి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సతీష్, గోపాల్ రెడ్డి, రాజారాం రెడ్డి, మహిళా సిబ్బంది సాయి జ్యోతి, అరవింద, నమిత త్రిపాఠి, సుమ, లావణ్య, గీత, అంజలి, కవిత మాజీ, తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాలలో న్యాయ అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం స్థానిక ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో న్యాయ అవగాహనా సదస్సును బుధవారం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలన్నారు. అందరూ క్రమశిక్షణగా మెలగాలన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా వివరించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మంచి చదువులు చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామన్నారు. ఏదైనా న్యాయ సహాయం కావాలంటే సంగారెడ్డిలోని న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత ఎలా ఉందో పరిశీలించారు. ఈ సదస్సులో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన

లక్డారం చౌరస్తాలోని మైల్ స్టోన్ డెవలపర్స్ వద్ద బీడీఎల్, ఓడిఎఫ్ ఉద్యోగుల ఆందోళన.



నవతెలంగాణ-పటాన్‌చెరు

మా ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేస్తున్న గడ్డం శ్రీనివాస్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీడీఎల్, ఓడిఎఫ్ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. బుధవారం సాయంత్రం మండలంలోని ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని 160, 175,191,196,201 పలు సర్వే నెంబర్లలోని 46 ఎకరాలలో 2017 సవత్సరంలో గడ్డం శ్రీనివాస్ రెడ్డి లేఔట్ చేసి 430 ప్లాట్స్ అమ్మారని, 390 ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసి ఇంకా 40 పాట్లను రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేస్తున్నాడని ఉద్యోగులు మైల్ స్టోన్ డెవలపర్స్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీడీఎల్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం అగ్రిమెంట్ చేసుకున్న ప్రకారం వారికి ఇవ్వాల్సిన డబ్బులు మొత్తం ఇచ్చినప్పటికీ తమకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేస్తూన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు చూపించిన ప్లాట్లలోకి వెళ్ళగా శ్రీనివాస్ రెడ్డి అనుచరులు, లేడి బౌన్సర్లతో తమను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. ఈ విషయాన్ని సంబంధిత పటాన్‌చెరు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసు వాళ్ళు వచ్చి వారిని ప్లాట్లలోనే ఉంచి మమ్మల్ని బయటకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకొని తమకు చెందాల్సిన ప్లాట్లను ఇప్పించాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

టైరు పగిలి కారు పల్టీ..

అక్కడికక్కడే యువకుడు మృతి.. పలువురికి గాయాలు



నవతెలంగాణ-కొండాపూర్

కారు టైరు పగిలి పల్టీ కొట్టడంతో.. కారు నడుపుతున్న ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న ఐదుగురు యువకులు గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని మల్కాపూర్ శివారులో జరిగింది. ఎస్సై భరత్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాదులోని కూకట్పల్లి ఎల్లమ్మ బండకు చెందిన మహమ్మద్ మహారోజ్ (27) తన స్నేహితులు మహమ్మద్ సలీం, మహమ్మద్ ఇర్ఫాన్,మహమ్మద్ గోరేమియా, అఖిల్‌లతో కలిసి వ్యాపారం పనిమీద బుధవారం కోహిర్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో మల్కాపూర్ గ్రామ శివారులో ఎన్‌హెచ్ 65 రహదారి పై ఉన్న అండర్ పాస్ బ్రిడ్జిపైకి రాగానే కారు టైరు పగిలిపోయి డివైడర్‌కు ఢీకొట్టింది. దాంతో అదుపుతప్పి పల్టీ కొట్టడంతో కారు నడుపుతున్న మహమ్మద్ మహారాజ్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. దాంతో వారిని వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి తమ్ముడు మహమ్మద్ ఫిరోజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ విడుదల



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆలయ కమిటీ చైర్మెన్ మద్ది ప్రతాప్ రెడ్డి ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్ది ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ప్రఖ్యాతి గాంచిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి 27 వరకు అంగరంగ వైభవంగా జరుగుతా యన్నారు. 23న రాత్రి అగ్నిగుండాలు, స్వామి వారి కళ్యాణం 24న ఉదయం 11:45 గంటలకు రథోత్సవం 25 మంగళవారం రాత్రి వేళలో జరుగుతాయన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ధర్మకర్తల మండలి ప్రథమ సమావేశం నిర్వహించి.. ప్రతీ ఒక్కరి సలహాలు సూచనలు తీసుకొని భారీ ఎత్తున బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ కార్యనిర్వాహణ అధికారి పి శశిధర్ గుప్తా తెలిపారు. భారీ సంఖ్యలో సందర్శకులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

పేదవారికే ఇందిరమ్మ ఇళ్ల పథకం



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ప్రభుత్వం పేదవారికే ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింప చేస్తుందని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆందోల్ మండల పరిధిలోని నేరేడుగుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల స్థలాలలో మార్కింగ్ వేసే పనులను బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవతో అందోలు నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారిని గుర్తించి పథకాన్ని వర్తింప చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, హౌసింగ్ పిడి చలపతిరావు, హౌసింగ్ డిఈ మల్లేశం, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఎంపీఓ సోమనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, నాయకులు రాజిరెడ్డి, వీర్ మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్ సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదు

పీఏసీఎస్ చైర్మెన్ యశ్వంత్ రెడ్డి



నవతెలంగాణ-టేక్మాల్ : టేక్మాల్ ప్రాథమిక సహకార సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ యశ్వంత్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక బ్యాంకు ఆవరణంలో ఏర్పాటు చేసిన మహాజన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017 ఏడాది నుంచి తనపై అబాండాలు మోపుతూనే ఉన్నారన్నారు. కోట్లాది రూపాయలు సహకార సంఘం నుంచి నాబార్డ్ నుంచి నిధులు తీసుకొని వచ్చి, అభివృద్ధి చేస్తే తనపై అవినీతి ఆరోపణలు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. కొందరు వ్యక్తిగత కక్షలను మనసులో పెట్టుకొని సొసైటీని వాడుకుంటున్నారన్నారు. ఆరోపణలు చేసే ముందు నిజ నిజాలేమిటో తెలుసుకోవాలన్నారు. గతంలో కొంతమంది చేసిన అవినీతిని తనపై రుద్దడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకొని, అభివృద్ధికి సహకరించాలని సూచించారు. బ్యాంకు లాభాల బాటలో ఉన్న బ్యాంకును నష్టాల్లో ఊబిలోకి తీసుకువచ్చారని చెప్పారు. అకారణంగా ఒక ఉద్యోగిని సస్పెండ్ చేయించారని తిరిగి ఆయన కోర్టుకు వెళ్లి సస్పెన్షన్ ఎత్తివేసుకున్నారని చెప్పారు. బ్యాంకుకు సంబంధంలేని అధికారులచే విచారణ చేపట్టి తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకున్నామని, పైశాచికానందాన్ని పొందారన్నారు. బ్యాంకు నిబంధనలకు కట్టుబడి ఉన్నామని, ఆయన చెప్పారు. ఇతరుల జోక్యం అనవసరమని, ఇప్పటికైనా వాస్తవాలతో నిరూపిస్తే తాను తప్పు నిరూపించడానికి ప్రజల వద్దకు వచ్చి ఆధారాలు చూపించాలన్నారు. ఇదే ప్రజలు వారి ఆగడాలను గమనిస్తున్నారన్నారు. తగిన సమయంలో ప్రజలు వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలకమండలి డైరెక్టర్లు వైస్ చైర్మెన్ రైతులు నాయకులు ఉన్నారు.

మళ్లీ కారెక్కేందుకేనా...!



- కేసీఆర్‌ను కలిసిన గూడెం
- సోదరుడి కొడుకు పెళ్లికి రావాలని ఆహ్వానం
- రీ ఎంట్రీకి రూట్ క్లియర్ కోసమేనా..?
- కాంగ్రెస్‌లో ఇమడలేని పరిస్థితులు
- నిత్యం గ్రూపుల వివాదాలు, అధిష్టానం జోక్యం
- అనర్హత కేసు తలనొప్పి మరోటి
- అసెంబ్లీకి హాజరైన కేసీఆర్‌ను కలిసిన మహిపాల్‌రెడ్డి
- కారెక్కనున్నట్లు పొలిటికల్ చట్రంలో చర్చ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అధికారికంగా ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే. కానీ..! అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఆయన బీఆర్ఎస్సా...? కాంగ్రెస్సా..? అనే సందిగ్ధం నెలకొంది. బీఆర్ఎస్ గుర్తుపై గెల్చినోళ్ల కాంగ్రెస్‌లో చేరడం పార్టీ పిరాయింపుల కిందికి వస్తుందని కోర్టులో కేసు వేయడంతో కాంగ్రెస్ ఆనవాళ్లు కనిపించకుండా ఫ్లెక్సీలు వేశారు. మూడు రంగుల కండువా కప్పుకోకుండా దూరంగా ఉన్నారు. మరో పక్క హస్తం పార్టీలో పాత కొత్త విభేదాలొచ్చాయి. తన అనుచరుల్ని తప్ప పాత కాంగ్రెస్ శ్రేణుల్ని పట్టించుకోలేదన్న విమర్శలొచ్చాయి. ఇంకేముంది ప్రత్యర్థి గ్రూపు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపైనే దాడి చేసే వరకు వచ్చింది. పార్టీలో తలెత్తిన గ్రూపు తగాదాలపై అధిష్టానం ఆరా తీసేందుకు విచారణ సైతం చేయాల్సి వచ్చింది. కాంగ్రెస్‌లో ఇమడలేక... పాత గూటికి చేరలేక సతమతమైన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తిరిగి కారెక్కేందుకు సిద్ధపడ్డారా..? అనే చర్చ నడుస్తోంది. అసెంబ్లీ సమావేశాల వేళ కేసీఆర్ సభకు హాజరైన సందర్భంగా గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడి కొడుకు పెళ్లికి రావాలని ఆహ్వానించేందుకు పెళ్లికార్డు ఇచ్చి కేసీఆర్‌ను కలిశారు. బీఆర్ఎస్‌లో చేరేందుకు ఎమ్మెల్యే పాత బాస్‌ను కలిశారనే గుసగుసలు చక్కర్లు కొడుతున్నాయి.

సోదరుడి కొడుకు పెళ్లికి రావాలని కేసీఆర్‌కు ఆహ్వానం

తన సోదరుడి కొడుకు వివాహానికి హాజరు కావాలని కోరుతూ గూడెం మహిపాల్‌రెడ్డి మాజీ సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు పెళ్లి పత్రిక అందజేసి ఆహ్వానించారు. బుధవారం ప్రారంభమైన రాష్ట్ర శాసన సభా సమావేశాలకు కేసీఆర్ హాజరయ్యారు. అసెంబ్లీ ప్రాంగణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఉన్న కేసీఆర్ వద్దకు మహిపాల్‌రెడ్డి వెళ్లారు. తన సోదరుడి పెళ్లికి సంబంధించిన కార్డును అందజేశారు. పెళ్లికి తప్పకుండా హాజరువాలని ఆహ్వానించి కోరారు. ఎమ్మెల్యే అందజేసిన పెళ్లికార్డును కేసీఆర్ చూసి చదివారంటూ మహిపాల్‌రెడ్డి పట్ల కాస్త సానుభూతిగానే ఉన్నారనే సంకేతాలు ఇచ్చినట్లేనని అక్కడ ఉన్న సర్కిల్‌లో చర్చ సాగిందంటున్నారు.

గులాబీ గూటికి వెళ్లేందుకేనా..?

గూడెం మహిపాల్‌రెడ్డి ఏది చేసినా సంచలనమే అవుతుంది. ఆయన మూడు పర్యాయాలు గులాబీ పార్టీ గుర్తుపై పటాన్‌చెరు ఎమ్మెల్యేగా గెలిచారు. బీఆర్ఎస్ వ్యతిరేక గాలి వీచినా పటాన్‌చెరులో మాత్రం కాంగ్రెస్‌ను ఓడించి గెలిచారు. అయితే తన కుటుంబానికి ఉన్న మైనింగ్ ఇతర వ్యాపారాలు, అందులో జరిగిన తప్పిదాల నేపథ్యంలో విచారణను ఎదుర్కోవాల్సి వచ్చింది. సోదరుడిపై కేసులవ్వడం, జైలుకెళ్లడం ఇదంతా తట్టుకోలేక అధికార పార్టీలో చేరిపోయారు. అక్కడ సీఎం రేవంత్‌రెడ్డితో సఖ్యతగానే ఉన్నప్పటికీ నియోజకవర్గ స్థాయిలో చిరకాల ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీగా ఉన్న కాట శ్రీనివాస్‌గౌడ్‌తో చేతులు కలిపి పని చేసే పరిస్థితిలేదు. సుదీర్ఘ కాలం ఇరువురు పోటీ పడి ఎన్నికల యుద్ధం చేసినందున ఒకే పార్టీలో ఇమడడం కష్టతరమైంది. ఎమ్మెల్యేగా తన అనుచరుల్ని మాత్రమే చూసుకుంటూ కాట అనుచరుల్ని పట్టించుకోలేదన్న విమర్శలొచ్చాయి. ఇరు గ్రూపుల మధ్య గొడవలు, పిర్యాదుల పరంపర కొనసాగింది. అధిష్టానం సైతం విచారణ చేసి సర్ది చెప్పే ప్రయత్నం చేసింది. అయితే నియోజకవర్గంలో కాంగ్రెస్‌లోనే ఇద్దరు ప్రత్యర్థులయ్యారు. ఒక పక్క కాట శ్రీనివాస్ గౌడ్‌తో పాటు బీఎస్పీ నుంచి పోటీ చేసి తనను ఓడించేందుకు ప్రయత్నం చేసిన నీలం మధు సైతం కాంగ్రెస్‌లో చేరారు. వాళ్లిద్దరితో కలిసి పని చేయలేని అనివార్య పరిస్థితులున్నందున గూడెం అనుచరులంతా పాత గూటి వైపు చూస్తున్నారు. ఎమ్మెల్యే ఇటీవల ప్యారానగర్ జేఏసీ నాయకులతో మాట్లాడిన సందర్భంగా కాంగ్రెస్ గురించి నెగిటివ్ కామెంట్ చేసినట్లుగా వీడియోలు వైరల్ అయ్యాయి. కాంగ్రెస్‌లో ఇమడలేకపోవడమే కాకుండా పార్టీ పిరయింపులపై సుప్రీం కోర్టులో కేసు ఉన్నందున అది మహిపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా బీఆర్ఎస్‌కు అనుకూలంగా తీర్పు వచ్చే అవకాశం కూడా ఉందనే చర్చ ఉంది. అందుకే గూడెం మహిపాల్‌రెడ్డి తిరిగి కేసీఆర్ సమక్షంలో పనిచేయబోతున్నారా..? అనే చర్చ నడుస్తోంది. కేసీఆర్‌తో లైన్ క్లీయర్ చేసుకునేందుకు పెళ్లి పేరుతో నేరుగా కలిశారన్న వాదన కూడా ఉంది. బీఆర్ఎస్ అధినేత సైతం కాంగ్రెస్, బీజేపీలతో పోరాడాల్సి ఉన్నందున పాత వాళ్లను దగ్గరకు చేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు గులాబీ

ఛాయాచిత్రకళలో వాస్తవాన్వేషణ

గీతంలో ఫోటోగ్రఫీపై ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ జాన్ ఆతిథ్య ఉపన్యాసం

నవతెలంగాణ-పటాన్‌చెరు

'ఒక చిత్రం వెయ్యి పదాలకు సమానం' అనేది నానుడి. దానిని మరింత విస్తృతపరుస్తూ, ఛాయాచిత్రకళలో 'నిజాన్ని వెతుక్కుంటూ..' అనే శీర్షికన, ఐఐటీ హైదరాబాదుకు చెందిన డాక్టర్ దీపక్ జాన్ మాథ్యూ బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదులో ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఛాయాచిత్రకళపై లోతైన అవగాహనను ఏర్పంచేలా సాగిన ఈ కార్యక్రమంలో.. ఫోటోగ్రఫీలో వాస్తవికత అర్థం, దాని చారిత్రక పరిణామం, ప్రామాణికత, ఫోటోగ్రఫీ, పెయింటింగ్ మధ్య దీర్ఘకాలిక పరస్పర చర్యను వివరించారు. శతాబ్దాలుగా ఫోటోగ్రఫీ ఎలా మారిపో యిందో డాక్టర్ మాథ్యూ అన్వేషించారు. వాస్తవికత యొక్క అవగాహనలను రూపొందించి, వాటిని పునర్నిర్వచించారు. ఎంతో ఆకర్షణీయంగా, ఆకట్టుకునేలా సాగిన ఈ కార్యక్ర మం వివిధ విభాగాల నుంచి వచ్చిన విభిన్న ప్రేక్షకుల కరతా ళ ధ్వనులతో ప్రతిధ్వనించింది. దృశ్య కథ చెప్పే కళ, విజ్ఞాన శాస్త్రంపై తాజా దృక్పథాలను మాథ్యూ వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్ఎస్) లోని మీడియా స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, అసోసియేషన్ ఆఫ్ డిజైనర్స్ ఇండియా,ఐఐటీ హైదరాబాదులు సహకారం అందజేశాయి.



కుండల తయారీపై అవగాహన

జీఎస్ హెచ్ఎస్‌లోని లలిత, ప్రదర్శన కళల విభాగం కుండల తయారీపై అత్యంత ఆకర్షణీయమైన ఒకరోజు కార్యశాలను నిర్వహిం చింది. ఇందులో పాల్గొన్నవారికి, మట్టితో పనిచేయడం వల్ల కలిగే సృజనాత్మక, చికిత్సా ప్రయోజనాలను తెలియజేసేలా సాగింది. కుండలు మాన సిక దృష్టి, ఏకాగ్రతను ఎలా పెంచుతాయో, సృజనాత్మక ప్రక్రియకు మించి రోజువారీ జీవితంలోకి విస్తరించే ప్రశాం తతను, సద్బుద్ధిని ఎలా పెంపొందిస్తాయో ఈ కార్యశాలలో అవగతం చేశారు. చికిత్సా లక్షణాలకు ప్రసిద్ధి చెందిన కుండలు చేతులను బలపరు స్తాయని, ఒత్తిడిని తగ్గిస్తాయని, మొత్తం మీద స్వాంతనను ఇస్తాయని నిర్వాహకులు వివరించారు. బంకమట్టిని అచ్చువేసే స్పర్శ అనుభవం, ఆందోళన తగ్గించడానికి సహాయపడడమే గాక, కొంత ఉపశమనం ఇవ్వడంతో పాటు మానసిక, శారీరక చురుకుదనాన్ని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ఆర్ వర్మ, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోస్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ వై.లలితా సింధూరి, కోర్సు సమన్వయకర్తడా.ఆదిశేషయ్యసాడే తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళ దారుణ హత్య

- ఆమె ఇంట్లోనే గొంతునులిమి హతమార్చిన దుండగుడు
- ఆనవాళ్లు దొరకకుండా బెడ్ తగులబెట్టి.. ఇంట్లో కారంపొడి చల్లిన వైనం
- చెవి కమ్మలతో పరార్..
- కాదీరాబాద్‌లో ఘటన





నవతెలంగాణ-వట్‌పల్లి

ఒంటరిగా ఇంట్లో ఉన్న ఓ మహిళను గుర్తు తెలియని దండగుడు గొంతునులిమి హత్య చేసి.. ఆమె చెవి కమ్మలు ఎత్తుకెళ్లాడు. తన ఆనవాళ్లు గుర్తుపట్టకుండా ఆ మహిళ నిద్రిస్తున్న బెడ్‌ను తగులబెట్టారు. ఇంట్లోని వస్తువులను చిందరవందరగా వేయడంతో పాటు.. ఇల్లు మొత్తం కారంపొడి చల్లి పరారయ్యాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండంలోని కాదీరాబాద్‌లో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాదీరాబాద్ గ్రామానికి చెందిన కొట్టే గౌరమ్మ(45) భర్త ఏడేండ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వారి ఒక్కగానొక్క కొడుకు ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. దాంతో గౌరమ్మ ఒక్కతే గ్రామంలో ఉంటున్నది. అయితే మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఆమె ఇంట్లోకి ప్రవేశించి గొంతు నులిమి హతమార్చాడు. ఆనవాళ్లు దొరకకుండా ఆమె పడుకున్న బెడ్‌ను తగలబెట్టి, ఇంట్లో కారంపొడి చల్లి వస్తువులన్నీ చిందర వందరు చేశాడు. ఆమె ఒంటిపై ఉన్న కమ్మలను తీసుకెళ్లాడు. కాగా ఉదయం 8 గంటలైనా ఆమె ఇంట్లో నుంచి బయటకి రాకపోవడంతో పక్కన ఇంటి వారు గమనించి.. తలుపులు తెరిచి చూడగా అసలు వి షయం వెలుగులోకి వచ్చింది. దాంతో మృతురాలి తమ్ముడు సాయిపేటకు చెందిన వీరేశంకు గ్రామస్తులు సమాచారం ఇవ్వగా.. అతను పోలీసులకు విషయం చెప్పాడు.

ఈ ఘటన గురించి తెలియగానే ఎస్పీ పరితోష్ పంకజ్ డీఎస్పీ సత్తయ్య గౌడ్, ఇంచార్జ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతికి సంబంధించిన ఆచూకీ తెలుసుకొ నేందుకు ప్రయత్నించగా ఎలాంటి ఆనవాళ్లు తెలియకపోవడంతో జాగిలంతో కూడా వెతికించారు. ఇంట్లోనే మహిళను హతమార్చడం.. ఊరు నిండా పోలీసులు మోహరించడంతో గ్రామంలో టెన్షన్ వాతారవణం నెలకొన్నది. కాగా మృతురాలి తమ్ముడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ సుధాకర్ తెలిపారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం జోగి పేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) పోరుబాట

జిల్లా కార్యదర్శి జి.జయరాజ్

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహిస్తున్నామని పార్టీ జిల్లా కార్యదర్శి జి. జయరాజు అన్నారు. పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాల్టీలోని పలు వార్డుల్లో బుధవారం పర్యటించారు. ఈ జయరాజు మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలకులు ఘోరంగా విఫలం చెందారన్నారు. ఇండ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్‌కార్డుల లాంటి పలు సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారన్నారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సంగారెడ్డి పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. పట్టణంలో మురికి కాలువలు సక్రమంగా లేక, సీసీరోడ్లు పగుళ్ల పట్టి, వీధిలైట్లు సరిగా లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని యెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి, నాయకులు రాజు మల్లేశం, సురేష్, నర్సింలు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- ఆరు గ్యారంటీల అమలుకు సరిపడా నిధులను బడ్జెట్లో కేటాయించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని.. ఈ బడ్జెట్‌లోనే ఆరు గ్యారంటీల అమలుకు నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణఖేడ్‌లోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారంటీల హామీ ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కానీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం హామీ తప్ప.. ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలు చేయడానికి ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇంకా పూర్తి స్థాయిలో కాలేదని, రైతు భరోసా డబ్బులు పడలేదన్నారు. వృద్ధులు, వితంతులు, వికలాంగులు పెన్షన్ హామీ అమలుకు నోచుకోలేదన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అమలు చేయలేదన్నారు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జూకల్ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ గృహాలు, రేషన్‌కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు రూ.10 లక్షల వరకు ఇవ్వాలన్నారు. బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల సాగునీరు ప్రాజెక్టులకు బడ్జెట్లో నిధులు కేటాయించే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమాజంలో సీపీఐ(ఎం) నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి ఎస్.రమేష్ నాయకులు అరుణ్, రాములు, జంబల్, సంతోష్, మైపాల్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



బెస్ట్ అవైల్డ్ ఎబుల్ స్కూల్స్‌కు సంబంధించి పెండింగ్ బిల్లులు పరిష్కారించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి, పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి ఎం.పరమేష్, డిప్యూటీ డైరెక్టర్ ఎస్‌సి అభివృద్ధి శాఖ సంగారెడ్డి జిల్లా అధికారి టి.అఖిలేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో ఎంపిక చేసిన బెస్ట్ అవైల్డ్ ఎబెల్ స్కూల్స్‌లకు ప్రభుత్వం నుండి గత కొన్ని నెలలుగా బిల్లుల రావడం లేదన్నారు. దాంతో స్కూల్స్ యాజమాన్యం విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు, దుస్తులు, మెనూ ప్రకారం, ఆహారం అందిచడం లేదన్నారు. దాంతో విద్యార్థులకు మెరుగైన సౌకర్యలు అందటం లేదని విద్యార్థుల తల్లి తండ్రులు ఆందోళన వ్యక్తచేస్తున్నారన్నారు. వందలాది మంది ఎస్ సి ఎస్ టి విద్యార్థులు భవిష్యత్తు దృష్టి లో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బెస్ట్ అవైల్డ్ ఎబుల్ స్కూల్స్ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు రాజు, ఫోరమ్ ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్,సహకార్యదర్శిపాండురంగం,కృష్ణతదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

- పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు పల్లపు నవీన్ సి హెచ్ అజయ్ కుమార్
- ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-మెదక్ టౌన్

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం సమస్యలతో సతమతమవుతున్నది. ప్రధానంగా సంక్షేమ వసతి గృహాలు గురుకులాలు కేజీబీవీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచమని ప్రకటించినా అవి అమలు కావడం లేదన్నారు. గత సంవత్సరం కాలం నుంచి హాస్టల్ మెస్ బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గత ఆరు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్ విడుదల చేయలేదన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జింగ్ పెంచి, యూనివర్సిటీలకు చాలీ చాలని నిధులతో కనీసం మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో విద్య నభ్యసించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం గత సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న హాస్టల్, మెస్, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలన్నారు. పెరిగిన ధరలకనుకూలంగా భోజనం చార్జీలు పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, సీఐటీయూ నాయకులు ఇతర సంఘాలు పాల్గొన్నారు



ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాటలు అర్ధరహితం

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్యారానగర్ డంపుయార్డ్‌తో కాంగ్రెస్ పార్టీ మహిళలకు అన్యాయం చేసిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడడం అర్థరహితం అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కోల్కురి నరసింహారెడ్డి దుయ్యబట్టారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సునీత లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ప్రభు త్వంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మహిళలకు అన్యాయం చేసిందని అనడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ సునీతా లక్ష్మారెడ్డికి 4 సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీ, 2 సార్లు మంత్రిగా అవకాశం ఇచ్చిందన్నారు. కాగా డంపుయార్డు విషయంలో అనుమతులు ఇచ్చిన వారే రొడ్డెక్కడం చూసి పటాన్‌చెరు, నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళామణులను అన్ని విధాలుగా అదుకొని ఆదరిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్, సాయిలు ముదిరాజ్, అక్షితు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెల్సుకున్న విద్యుత్ అధికారులు

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలోని నల్లవల్లి, మాంబాపూర్ గ్రామాల్లో విద్యుత్ శాఖ ఏడీఈ దుర్గాప్రసద్, ఏఈ రవీందర్ సిబ్బందితో కలిసి రైతుల పంట పొలాల్లో బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా పొలాల వద్ద విద్యుత్ సమస్యల గురించి రైతులను అడిగి తెల్సుకున్నారు. విద్యుత్ అంతరాయం వల్ల పంట పొలాలు ఎండిపోతే.. నేరుగా విద్యుత్ అధికారులకు సమాచారం అందజేయా లని సూచించారు. ట్రాన్స్ఫార్మర్స్ పనిచేయకపోవడం వల్ల విద్యుత్ రాక బోరు బావుల కింద వేసుకున్న పంట పొలాలు ఎండిపోతే సంబంధిత లైన్మెన్ కానీ అందుబాటులో ఉన్న విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా ఏఈ రవీందర్ మాట్లాడుతూ.. గ్రామాల వారీగా కేటాయించిన విద్యుత్ లైన్మెన్, జేఎల్ఎంలు రైతులకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్య గురించి తెలియగానే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. లేని పక్షాన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పరీక్షా కేంద్రాల వద్ద భద్రతను పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రభుత్వ జూనియర్ కాలేజ్, సెయింట్ ఆంథోని కళాశాల ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ బుధవారం సందర్శించారు. ఈ నెల 6వ తేది నుంచి 22వ తేది వరకు జరుగుతున్న ఇంటర్ మీడియట్ పరీక్షల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద 125 బీఎన్ఎస్ఎస్, (144) సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడ్డానికి వీలులేదన్నారు. 100 మీటర్ల దూరం వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎలాంటి జిరాక్స్ సెంటర్స్ ఓపెన్ చేయకూడదన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించొద్దని సిబ్బందికి సూచించారు. ఎస్పీతోపాటు సంగారెడ్డి టౌన్ సిఐ రమేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ భూమిపై ట్రెయినీ కలెక్టర్ విచారణ

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని గుంజేటిలో గల 112 సర్వే నంబర్ ప్రభుత్వ భూమికి సంబంధించిన సంగారెడ్డి కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు అందింది. దాంతో ఆ ప్రభుత్వ భూమిపై ట్రెయినీ కలెక్టర్ మనోజ్ కుమార్ స్థానిక ఆర్డిఓ రామ్‌రెడ్డి, రెవెన్యూ అధికారులతో బుధవారం విచారణ చేపట్టారు. ప్రభుత్వ భూమికి సంబంధించి రిపోర్ట్ సేకరించారు. ఈ పరిశీలనలో సర్వేయర్ లాల్‌సింగ్, రెవెన్యూ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

జోగిపేట పోలీసు స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పోలీసు స్టేషన్‌ను ఎస్పీ పరితోష్ పంకజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రతను తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డ్‌ను పరిశీలిస్తూ.. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు అండగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఎస్బీ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, జోగిపేట యస్.హెచ్.ఒ పాండు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

25శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట



ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 శాతం రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జోగిపేట ఆర్డీవో పాండు తెలిపారు. బుధవారం అందోల్ జోగిపేట పురపాలక సంఘము లో ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హెల్ప్ డెస్క్‌లో ఎల్ఆర్ఎస్ ఫీజు 25శాతం రాయితీతో చెల్లించుటకు ఈనెల 31 వరకు చివరి అవకాశం ఉందన్నారు. అందోల్ జోగిపేట పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సిహెచ్.తిరుపతి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ వినయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కొండాపూర్

గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గంగారం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడుతూ.. పని ప్రదేశంలో కూలీలకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. వేసవికాలంలో ఎండలు విపరీతంగా ఉంటున్నందున పని ప్రదేశాల్లో తాగు నీరు తప్పకుండా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్‌ను నీటిలో కలుపుకొని తాగాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట టీఏ ప్రభాకర్, ఎఫ్ఏ రవి తదితరులు ఉన్నారు.

వేగవంతంగా ఇంటి పన్ను వసూలు

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల మున్సిపాల్టీ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ ఆదేశాల ఆదేశానుసారం ఇంటి పన్ను వసూలను వేగవంతం చేశారు. ఈ మేరకు కార్యదర్శులు ప్రభాకర్, సంగీత, నారాయణ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పన్ను వసూలు చేస్తున్నారు. ఈ నెలాఖరులోపు మున్సిపాల్టీలో ఉన్న అన్ని గ్రామాల్లో ఇంటి పన్నులను చెల్లించాలన్నారు.



ఆకాష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఆకాష్‌రావు జన్మదిన వేడుకలను పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి శాలువాతో సన్మానించి, ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి పీఏసీఎస్ వైస్ చైర్మెన్ బి రాజు, జైరాజ్, అర్జున్,కృష్ణ, మారుతీ రెడ్డి, సంగుపటేల్, లోకేష్ రెడ్డి, శ్రీకాంత్, వీర రెడ్డి, పవన్, నరేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డీహెచ్పీఎస్ సంఘానికి రాజీనామా

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

డిహెచ్పిఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష బాధ్యతలకు రాజీనామా చేస్తూ రాష్ట్ర కార్యదర్శికి రాజీనామా లేఖను పంపిస్తున్నట్టు ఎస్ గణపతి తెలిపారు. వ్యక్తిగత కారణాల వల్ల సంఘానికి, సభ్యత్వానికి, తన పదవికి రాజీనామా చేస్తున్నానన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన పెద్దలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కాగా తన రాజీనామాని ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు చెల్లించాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్



జాతీయ ఉపాధి హామీలో పనిచేస్తున్న తమకు రెండు నెలల జీతాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. వెంటనే ఆ జీతాలు చెల్లించాలి కోరుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవోకు బుధవారం వినతిపత్రం అందజేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్లకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షుడు అబ్బాస్ అల్లి, మార్త, సోనియా, చంద్రకళ, విట్టల్, రవి, బీరప్ప తదితరులున్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని రహమత్‌నగర్‌లో శ్రీ సాయి హాస్పిటల్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ సాయి హాస్పిటల్ యాజమాన్యం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, వార్డ్ ఇన్చార్జి సమీ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా సదాశివపేట పట్టణం మత సామ్రాస్యానికి ప్రతీక అన్నారు. మనిషి సత్ప్రవర్తనలో నడవడానికి రంజాన్ ఉపవాస దీక్షలు ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిం చాలని ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యుడు ఆకాష్ డిమాండ్ చేశారు. ఏబీవీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యారంగంపై కాంగ్రెస్ సర్కార్ సవితితల్లి ప్రేమ చూపిస్తున్నదన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7శాతం నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. ఈసారైన బడ్జెట్‌లో 15శాతం నిధులు విద్యారంగానికే కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాజు, నగర కార్యదర్శి మహేష్, శివాజీ, శేఖర్, మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.



పంట రక్షణే.. ప్రాణ సంకటం

అడవిపందుల నుంచి పంట రక్షణ కోసం విద్యుత్ కంచెలు

- ప్రమాదవశాత్తు వాటివల్లే ప్రాణాలు కోల్పోతున్న రైతన్నలు
- ఇటీవలే అన్నాదమ్ములు మృతి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో అడవి పందుల బెడద రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రిళ్ల గుంపులు గుంపులుగా వచ్చి పంటను మొత్తం నాశనం చేస్తున్నాయి. చేతికొచ్చిన పంట మొత్తం నాశనం అవుతుండడంతో.. పంట రక్షణ కోసం రైతన్నలు వివిధ రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఏది చేసినా పందుల బెడద మాత్రం తగ్గకపోవడంతో.. విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయాల్సి వస్తోంది. ఈ రక్షణ చర్యలే వారి పాలిట ప్రాణ సంకటాలు అవుతున్నాయి. విద్యుత్ సాయంతో రక్షణ ఏర్పాటు చేస్తుండగా.. చేసిన తర్వాత ప్రమాదవశాత్తు ఆ కంచెకు తగలడంతో రైతులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు ఇలాంటి విద్యుత్ ప్రమాదంలో ఇటీవలే మృతి చెందడమే.. ఈ సమస్యకు తీవ్రతకు అద్దం పడుతోంది.

నియోజకవర్గంలో ప్రధానంగా పండ్ల తోటలు, చెరుకు తోటలు, కూరగాయలతోటలు, అల్లం మడులు, టమాటా, అరటి తోట, పూల తోటలు సాగు చేస్తుంటారు. అయితే అడవి పందుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడం అన్నదాతకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రాత్రి వేళల్లో గుంపులుగా పంట చేలల్లో చొరబడి నాశనం చేస్తున్నాయి. వేల రూపాయలు ఖర్చు చేసి పంటలను సాగు చేస్తుంటే.. చేతికొచ్చిన పంటలను ఒక్కరాత్రిలో నాశనం చేస్తున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

పంట రక్షణ కంచెలతో ప్రమాదాలు..

కేవలం విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తేనే పందుల బెడద తగ్గుతుందని పొలం చుట్టూ రైతులు కరెంట్ షాక్‌తో కంచెలు పెడుతు న్నారు. ఆ కంచెకు తగిలితే విద్యుద్ఘాతంతో పందులు అక్కడికక్కడే మృత్యువాత పడతాయి. దీంతో తమ పంట పొలాలను రక్షించుకోవచ్చు అని రైతులు ఈ ప్రయోగాలను చేస్తున్నారు. అయితే ఉదయం పూట పొలాలకు నీటిని పట్టేందుకు వెళ్లే రైతులు ఈ విద్యుత్ ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోతున్నారు.

విద్యుత్ కంచె ఏర్పాటు చేయబోతూ అన్నాదమ్ములుమృతి

ఇటీవలే జహీరాబాద్ మండలంలోని గోవింద్పూర్ గ్రామంలో పందుల బెడద నుంచి కాపాడుకునేందుకు ఇద్దరు అన్నదమ్ములు తమ పొలం చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేశారు. అయితే వారికి అవగాహన లేకపోవడంతో 11 కెవి వైర్లకు నేరుగా కొండ్లు వేశారు. దాంతో విద్యుత్ ప్రమాదానికి గురై ఇద్దరు అన్నదమ్ములు అక్కడికక్కడే మృతి చెందారు. గతంలో కూడా మొగుడంపల్లి జహీరాబాద్ మండలాల్లోని సర్జరావు పేట తండా, పడియాల్ తండా, మిట్టు నాయక్ తండాల్లో పలువురు విద్యుత్ ప్రమాదాలకు గురై మృతి చెందిన ఘటనలు ఉన్నాయి.

చీరలతో కంచెలు.. మైకులతో శబ్దాలు

పంట పొలాలను అడవిపందుల నుంచి కాపాడుకోవడానికి రైతులు వివిధ రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా పంట చుట్టూ రంగురంగుల చీరలతో కంచె ఏర్పాటు చేస్తున్నారు. వాటిని చూసి భయపడి పందులు పంటలోకి రాకుంటా ఉంటాయని రైతుల నమ్మకం. అంతేకాకుండా పరదాలను, బ్యానర్‌లను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఇన్ని చేస్తున్నా పందులు మాత్రం పంట చేలల్లోకి వస్తుండడంతో.. చివరాఖరికి బైండింగ్ వైర్లతో కరెంట్‌షాక్‌ను కూడా పెడుతున్నారు. మరో పక్క కొందరు



రైతులు బ్యాటరీలతో మైకులను ఏర్పాటు చేసి పెద్ద పెద్ద శబ్దాలు చేయిస్తున్నారు. వాటికి భయపడి పందులు పంట పొలాల్లోకి రావని.. కొత్త కొత్త ఉపాయాలను ఆలోచిస్తున్నారు.

అటవీ జంతువులకు హాని కలిగించొద్దు

పంట నష్టం పేరుతో పొలాల చుట్టూ విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి షాక్ పెడుతుండడంతో మనుషులతో పాటు వన్యప్రాణులు కూడా ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇది మంచి పరిణామం కాదు. వన్యప్రాణులకు నష్టం కలిగినట్లు మా దృష్టికి వస్తే చట్టరీత్యా చర్యలు చేపడతాం. కరెంటు షాక్ కాకుండా.. ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలి.

-అఫ్రోజ్ బేగం, ఎఫ్ఆర్ఓ

విద్యుత్ తీగలను అమర్చడం నేరం

పంట పొలాలకు చుట్టూ విద్యుత్ తీగలను అమర్చడం చట్టరీత్యా నేరం. మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం. విద్యుత్ తీగలకు బదులు ప్రత్యామ్నాయంగా ఇతర పరికరాలను అమర్చుకోవాలి.

-మధు, ఎడీఏ

కెరియర్ టెక్నాలజీ సంస్థ కృషి హర్షనీయం

- ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక సౌకర్యాల కోం చేస్తున్న కృషి హర్షణీయం
- కలెక్టర్ క్రాంతి వల్లూరు
- పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రయివేటు సంస్థలు భాగస్వాములు కావడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో కెరియర్ టెక్నాలజీ సంస్థ సిబ్బంది పాఠశాలలను దత్తత తీసుకొని పాఠశాలలు వివిధ మౌలిక వసతుల కల్పన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టం ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రయివేటు సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యాసంస్థల రూపురేఖలు మారుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రైవేట్ సంస్థల యాజమాన్యం సిబ్బంది కృషి చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రైవేట్ సంస్థల తోడ్పాటు అందించడం వల్ల నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్య చదువుకునే అవకాశం కలుగు తుందన్నారు. పాఠశాలలో నూతనంగా ఎర్పించిన టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ ట్యాంకును తాగు నీటి కుళాయిలను కలెక్టర్ పరిశీ లించారు. సైన్స్ ల్యాబ్‌ను కలెక్టర్ ప్రారంభించారు. రూ.50 లక్షలతో క్లాస్ రూమ్స్ రెన్నోవేషన్ స్పోర్ట్స్ ఐటమ్స్, సైన్స్ మెటీరియల్‌ను, మౌలిక సదుపాయాలను కెరియర్ వారియర్ సభ్యులు చేపట్టినట్లు చెప్పారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు సంస్థ యజమాన్యం సిబ్బంది చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, కెరియర్ టెక్నాలజీ సంస్థ నిర్మాణ అధినేత నందా లక్కీరాజు, నిర్మాణ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ-కంది



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మండలంలోని చేర్యాల గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా చేర్యాల గ్రామాన్ని ఎంపిక చేసినట్టు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో జిల్లా స్థాయి అధికారుల నిఘా ఉంచి పనులు వేగవంతంగా జరిగేలా చూస్తున్నామన్నారు. గ్రామంలో 65 ఇళ్ళు మంజూరు చేయగా 12 ఇండ్లు బేస్‌మెంట్స్ స్థాయిలో ఉన్నాయని.. ప్రస్తుతం మూడు ఇండ్లు నిర్మాణ స్థాయిలో ఉన్నట్లు అధికారుల బృందం వాటిని పరిశీలించింది. ఇల్లు పూర్తిగా లేని అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఇండ్లను 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలన్నారు. మిగతా ఇండ్ల నిర్మాణం పనులు కూడా వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తిగా ఇండ్లు నిర్మించి ఇస్తుండడంతో పథకం అమలు మరింత వేగంతో అవుతుందన్నారు. ప్రభుత్వ విధానా లు ఇది నిదర్శనమన్నారు. లబ్ధిదారులు వీటి ప్రయోజనాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పైలెట్ ప్రాజెక్టులో నీటిపారుదల వసతి మౌలిక వసతులు కల్పనతో పాటు ఇంటి పరిసరాలు మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థ, విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అధికారులు ఇండ్ల నిర్మాణం, నాణ్యతపై మరింత దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ చలపతిరావు, ఏఈ మాధవరెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, నయాబ్ తహసీల్దార్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ ఫలితాలు నిలిపివేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షలను చేపట్టనున్నారు. అందలో భాగంగా ఎమ్మార్పీఎస్ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో ఈ నిరవధిక దీక్షను పూలమాలలు వేసి ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆయుధాల రాంచందర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ మాట్లాడుతూ.. గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని ఆగస్టు 1న అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎస్సీ వర్గీకరణ చట్టం వస్తుందని చెప్తూనే మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే అన్నారు. గ్రూప్ -1,2,3, హెచ్‌డబ్ల్యూఓ, ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఉస్మానియా విశ్వవిద్యలయంలో శాంతియుతంగా ప్రజాస్వామ్య బద్ధంగా దీక్షలు చేస్తున్న మాదిగ విద్యార్థులను అక్రమంగా అరెస్ట్ చెయ్యడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జైరాజ్ మాదిగ, టింకు మాదిగ, సుకుమార్ మాదిగ, నర్సింహా మాదిగ, దిలీప్ మాదిగ, ప్రభాకర్ మాదిగ, నిర్మల్ మాదిగ, రాజు మాదిగ, పవన్ మాదిగ, మనోజ్ మాదిగ, లాజర్ మాదిగ, పవన్ కుమార్ మాదిగ, పుత్రాజ్ మాదిగ లు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గోడగడియారం వితరణ

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట పట్టణానికి చెందిన కీర్తిశేషులు నర్రా సత్తెమ్మ బిక్షపతి ల వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు నర్రా భీమ్ రాజ్ బుధవారం జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆస్పత్రి ఆర్ఎంవో అశోక్ కుమార్‌కు గోడ గడియారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆసుపత్రికి చిన్నపాటి సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ సునంద , హెడ్ నర్స్ శకుంతల , మరియు నర్సింగ్ ఆఫీసర్ శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్

ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటు అని తెలంగాణ రైతు సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య విమర్శించారు. ఈ మేరకు రుణమాఫీ వెంటనే చేయాలని తహసీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలో రెండు లక్షల రుణ మాఫీ కాని రైతులు చాలామంది ఉన్నారని.. వారికి వెంటనే రుణమాఫీ చేయాలన్నారు. ప్రతీ రైతుకు డబ్బులు అకౌంట్లో పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.నర్సింహారెడ్డి, కమిటీ సభ్యులు రఘుపతి, సంజీవులు, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-జహీరాబాద్

తమ పదవీ కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల జెఏసి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఉదయం జహీరాబాద్ నుంచి హైదరాబాద్ తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, తాజా మాజీ సర్పంచులు చిన్న రెడ్డి (శేఖపూర్) విజయ్ (రాయిపల్లి డి)లను పట్టణంలోని అతిథి హోటల్ వద్ద జహీరాబాద్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఉద్యమానికి సిద్ధమైన ట్టు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పంచాయతీలో నిధులు అందుబాటులో లేకపోం యన ప్పటికీ సర్పంచులు అప్పు చేసి అభివృద్ధి పనులు చేశారన్నారు. ఆ బిల్లులు చెల్లించకపోవడం విచార కరమని ఆవేద వ్యక్తం చేశారు. బిల్లులను వెంటనే చెల్లిం చాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామ ప్రథమ పౌరులుగా ఉండి ప్రజలకు సేవలందించిన మాజీ సర్పంచ్‌లు తమ బిల్లుల కోసం అడిగే ప్రయత్నం చేస్తే పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
గురువారం | 13 మార్చి 2025 | www.navatelangana.com

రైతులు ఆధునిక వ్యవసాయం చేయాలి

- జిల్లా వ్యవసాయాధికారి వినయ్



నవతెలంగాణ-పాపన్నపేట

రైతులు ఆధునిక సాగుకు సిద్ధం కావాలని జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన మండల పరిధిలోని పాపన్నపేట, చిత్రియాల్ డీసీఎంఎస్ ఎరువుల దుకాణాలను, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరాకనుగుణంగా, వ్యవసాయ అధికారుల సలహా మేరకు ఎరువులు వాడాలని చెప్పారు. ఎరువుల దుకాణాదారులు నాణ్యమైన ఎరువులను విక్రయించాలని సూచించారు. నిబంధనల కనుగుణంగా వ్యాపారం చేయాలన్నారు. రైతులకు ఎన్ని సమస్యలు వచ్చినా, వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఆయన వెంట పాపన్నపేట మండల వ్యవసాయ అధికారి నాగమాధురి ఉన్నారు.

వరి పైరును కాపాడుకోవాలి



నవతెలంగాణ-టేక్మాల్

యాసంగి సీజన్లో ఎండ తీవ్రత ఉన్నందువలన వరి పైరు ఎండి పోతుందని, వ్యవసాయ బోరులు సక్రమంగా నడవకపోవడంతో వరికి చీడపీడలు తెగుల ఆశించే ఆస్కారం ఉందని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ అన్నారు. వరిపైరు కాపాడుకోవాలంటే వరి పైరులో నీరు సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు బుధవారం మండల పరిధిలోని, బొడమట్పల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ వరి క్షేత్రాలను సందర్శించి ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున వరి ఎండి పోకుండా పలు సూచనలు చేశారు. అందులో భాగంగా వరికి అవసరం మేరకు మాత్రమే నీరు ఇవ్వాలని రైతులకు సూచించారు.

నస్కల్ వాసుకి రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన గోశిక వెంకటేష్ ఉన్నత చదువులకు హర్యానా , హిసార్ గురు జంబేశ్వర్ విశ్వవిద్యాలయం నుంచి బీటెక్ ప్రింటింగ్, ప్యాకేజ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. భారత రాష్ట్రపతి, హర్యానా గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గోషిక వెంకటేష్ మాట్లాడుతూ , హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగం చేస్తున్నానని తన కృషికి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ప్రోత్సహంతో రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం తీసుకోవడం జరిగిందన్నారు. తాను మొదట డిప్లొమా, జిజెయు నుంచి బి.టెక్, ఎం.టెక్ చేశానని, తరువాత ఒక ప్రైవేట్ ఉద్యోగం చేశానని తెలిపారు. కొన్ని సంవత్సరాల తరువాత తనకు ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగం వచ్చింది. బంగారు పతకం వచ్చినందుకు తనకు చాలా గర్వంగా అనిపిస్తుందన్నారు.

పోతులబోగూడలో పబ్బ మహేష్ గుప్త ఆర్థికసాయం



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని పోతులబోగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చాకలి శేఖర్ పెద్దమ్మ అనారోగ్యంతో ఇటీవలే మరణించారు. విషయం తెలుసుకున్న జెడ్పీ ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తనవంతు సహాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. అడిగిన వెంటనే కాదనకుండా ఆర్థికసాయం అందించిన దాత పబ్బ మహేష్ గుప్తకు బీఆర్ఎస్ యువ నాయకులు పత్రాల ప్రశాంత్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్కనీ నాగరాజు, చింతల శివకుమార్, మంద అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ -పాపన్నపేట

కుటుంబ కలహాలతో విషం తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన అవుసుల రాములు (40) గోల్డ్ స్మిత్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొన్ని నెలలుగా సంసార విషయంలో భార్య భర్తల మధ్య గొడవలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో భార్య సరళ పిల్లలను తీసుకొని నెల క్రితం పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో అప్పటి నుంచి దిగులుగా ఉండేవాడు. బుధవారం ఉదయం గ్రామ ప్రధాన రోడ్డు పక్కన గుర్తుతెలియని విషం తాగి కింద పడిపోయి ఉన్నాడు. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తమ్ముడు లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

గ్రూప్-2లో 18వ ర్యాంకు సాధించిన అర్జున్ రెడ్డి



నవతెలంగాణ -పాపన్నపేట

మండల కేంద్రమైన పావన్నపేటకు చెందిన అర్జున్ రెడ్డి గ్రూప్-2 పరీక్షలో స్టేట్ 18వ ర్యాంకు సాధించి తన సత్తా చాటాడు. హవేలి ఘనపూర్ మండల రెవిన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అర్జున్ రెడ్డి గ్రూప్-2లో 413.890 మార్కులు సాధించాడు. ఇతని తండ్రి నరేందర్ రెడ్డి మెదక్‌లో లైబ్రేరియన్‌గా, తమ్ముడు అరుణ్ రెడ్డి ఆర్ అండ్ బీలో ఏఇగా, బాబాయి శ్రీనివాస్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్‌గా వనిచేసున్నారు. కుటుంబంలోని వ్యక్తులందరు ప్రభుత్వ ఉద్యోగులు కావడం విశేషం. గ్రూప్-1 సాధించాలన్నది తన లక్ష్యమని అర్జున్ రెడ్డి తెలిపాడు.

రైతుల సమస్యలు తీర్చడంలో బీకేఎస్ ముఖ్య పాత్ర



నవతెలంగాణ-నార్సింగి

భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రం, శేరిపల్లి, శంఖాపూర్, జప్తి శివునూర్ గ్రామాలలో భారతీయ కిసాన్ సంఘ్ జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా భారతీయ కిసాన్ సంఘ్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. కరెంటు, రుణమాఫీ తదితర సమస్యలు పరిష్కరించడంలో కిసాన్ సంఘ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మాకర్ నాగోజి, గణపురం స్వామి రెడ్డి, యెన్నం రామచంద్రారెడ్డి, కొన్యాల బుచ్చిరెడ్డి, సత్య పాల్ రెడ్డి, నరేష్, సోమరాజు, రమేష్, రాములు, అంజయ్య పండరి గౌడ్, రాములు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనాపూర్ మండల పరిధిలోని రాజి పేట్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం గా దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులుగా సాత్విక,అలేఖ్య, శ్రీజ, హర్షిని,శ్రీవాణి, రాజు, భార్గవ తేజ స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా హవేలి ఘనపూర్ మండల విద్యాధికారి మధుమోహన్, స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగుల్ మీరా,రాజ్ పేట్ జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

శ్రీ రేణుక ఎల్లమ్మనుదర్శించుకున్న మాజీ చైర్మన్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో, బుధవారం రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ దంపతులు హాజరై రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్ గౌడ్, నాయకులు మురళి గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి నుంచి ఉప్పులింగాపూర్ మీదుగా రోడ్డు వేయాలి

- 19న సిపిఎం ఆధ్వర్యంలో వెల్దుర్తి టు మెదక్ పాదయాత్ర జయప్రదం చేయాలి
- సీపీఐ(ఎం) కార్యవర్గ సభ్యుడు ఏ మల్లేశం

నవతెలంగాణ -వెల్దుర్తి

వెల్దుర్తి నుంచి ఉప్పులింగాపూర్ మీదుగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, 19న సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం కార్యవర్గ సభ్యుడు ఏ మల్లేశం కోరారు. బుధవారం మండల కేంద్రం లో రోడ్డు వెడల్పు కోసం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యుడు ఏ మల్లేశం మాట్లాడారు. వెల్దుర్తి నుంచి ఉప్పులింగాపూర్ రామ్మాయిపల్లి శెట్టిపల్లి పిల్లికోటాల్ మెదక్ వరకు రోడ్డు ఎన్నో ఏళ్ల క్రితం వేసిన బీటీ రోడ్డు పూర్తిగా గుంతలమయమై కంకరాలు తేలి బైకులు అదుపుతప్పి యాక్సిడెంట్ అయి ప్రాణాలు పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు మారిన పాలకులు పట్టిం చుకోక రోడ్డు పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందిక రంగా మారిందన్నారు. రోడ్డు వెడల్పు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈనెల 19న వెల్దు ర్తి నుంచి మెదక్ వరకు సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు రహదారులు వేయడం జరిగిందని గుర్తు చేశారు. ఒక వెల్దుర్తి నుంచి మెదక్ వరకు రోడ్డు వేయకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం దిగిరాకపోతే ఈ నెల 19న పాద యాత్రకు ప్రజలందరి సహకారంతో మెదక్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామన్నారు. రోడ్డు వెడల్పు జరిగినట్లయితే వెల్దుర్తి మండలం అభివృద్ధి చెందుతుందన్నారు. వ్యాపారం లో కూడా అభివృద్ధి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గౌరీ, హమాలి సంఘం కార్మికులు పాల్గొన్నారు.



పస్తులుండి పని ఎట్లా చేయాలి

- గ్రామపంచాయతీ కార్మికుల ఆకలి కేకలు ప్రభుత్వానికి పట్టవా
- పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి
- మెదక్ కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-మెదక్ టౌన్

గ్రామపంచాయతీ కార్మికుల ఆకలి కేకలు ప్రభుత్వానికి పట్టవా అని, పస్తులుండి పని ఎట్లా చేస్తారని జిల్లా కోశాధికారి, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కే నర్సమ్మ ప్రశ్నించారు. మెదక్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కే నర్సమ్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలల నుండి కొంత మందికి 9,10 నెలల నుంచి ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదన్నారు. గ్రామాలలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామపంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య పనులు, వాటర్ సప్లై, ఎలక్ట్రిషన్ పనులు మొదలైనవి నిర్వహిస్తారన్నారు. ఈ పని మీదనే ఆధారపడి జీవిస్తున్నారని, వేరే ఆర్థిక అవకాశాలు ఏమీ లేవని, అలాంటప్పుడు చేసిన కష్టం 9 నెలల నుంచి రాకపోతే కార్మికులు ఏమి తిని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వ అధికారులకు ఎవరికైనా 9 నెలల నుంచి వేతనాలు రాకుండా విధులు నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్మికుల గోడు వినబడడం లేదా, వినబడి చూస్తూ కావాలని పంచాయతీ కార్మికులను వివక్షకు గురి చేస్తుందా అని ప్రభుత్వం మీద అనుమానాలు వస్తున్నాయన్నారు. ఇప్పటి వరకు గ్రామపంచాయతీ నుండి వేతనాలు చెల్లించేవారు జనవరి నుండి ప్రభుత్వమే ఒకటో తారీఖున గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మీడియా ముందు మాట్లాడారు. ఇప్పటి వరకు 9 నెలల నుండి వేతనాలు రాక అవస్థలు పడుతూ అప్పులు వేసి ఆరోగ్యాలు పాడు చేసుకుని, తినడానికి తిండి లేక కార్మికులు గ్రామాలలో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఎవరు బాధ్యులన్నారు. గ్రామపంచాయతీ కార్మికులతో గ్రామాలలో ఉపాధి పనులు చేయిస్తున్నారని, పంచాయతీ కార్మికులు పరిశుద్ధ పనులు నిర్వహించాల ఉపాధి హామీ పని నిర్వహించాలా అధికారులు తేల్చి చెప్పాలని అన్నారు. రెండు సంవత్సరాల నుంచి నాలుగు జతల యూనిఫామ్, ప్రతినెలా సబ్బులు నూనెలు ఇవ్వాల్సిందగా అవి కూడా అందించడం లేదన్నారు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ అధికారులు నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలను వెంటనే చెల్లించాలని పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆసిఫ్ గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు స్వామి, రమేష్, రవి, వసంత, పుష్ప పాల్గొన్నారు.

జీపీ కార్మికుడికి బ్రెయిన్ స్ట్రోక్

- ప్రతి నెల మందుల కోసం రూ.8,000 ఖర్చు
- దాతల కోసం ఎదురుచూపులు



నవతెలంగాణ-కౌడిపల్లి

గ్రామపంచాయతీ కార్మికుడికి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబం రోడ్డున పడ్డది. మండల పరిధిలోని, మనంతాయిపల్లి తండా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న జీపీ కార్మికుడు మూడ్ విట్టల్ కు రెండు నెలల కింద బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి కుడి కాలు, కుడి చేయి పనిచేయడం లేదు. నోటి మాట రావడం లేదు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో చెట్ల మందులు తాగడంతో ఆరోగ్యం మరింత క్షీణించింది. కొందరు కౌడిపల్లి పంచాయతీ కార్యదర్శులు కొంత ఆర్థిక సహాయం చేసి యశోద హాస్పిటల్‌లో మెరుగైన చికిత్స కోసం చేర్పించారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఈ రాజిరెడ్డి తీసుకెళ్లి చికిత్సలు చేయిస్తున్నారు. ప్రతినెల మందుల కోసం రూ.8000లు అవసర పడుతున్నది. మండలంలో జిల్లాలో ఏ ఒక్కరన్న సహాయం చేస్తారేమోనని, ఆపన్న హస్తం కోసం ఆ కుటుంబం ఎదురుచూస్తూ ఉంది. దాతలు ముందుకు వచ్చి గ్రామ పంచాయతీ కార్మికుడికి ఆర్థిక సాయం చేయాలని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి కోరారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ





నవతెలంగాణ-చిలిపిచేడ్

చండూరు గ్రామానికి చెందిన చౌటకూరి గోవర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి బ్రదర్స్ చిలిపిచేడ్ మండలంలో విద్యార్థులకు బుధవారం పరీక్షా ప్యాడ్స్‌ను పంపిణీ చేశారు. మండలంలోని ఏడు పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు 300 పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలిపిచేడ్ మండలంలో ఫస్ట్ ,సెకండ్, థర్డ్, పాస్ అయిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తానని తెలిపారు. మండలంలో సేవే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విట్టల్, కాంప్లెక్స్ హెచ్‌ఎం రమేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చదివిన 64 మంది పదో తరగతి విద్యార్థులకు మంగళవారం నర్సాపూర్ వ్యవసాయ శాఖ మండల అధికారి దీపిక సాకారంతో విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు కావలసిన పరీక్షల సామాగ్రి ఎగ్జామ్ ప్యాడ్, పెన్స్, పెన్సిల్స్, ఎరేసర్, షార్ప, స్కేల్, హాల్ టికెట్ కవర్ ను ఆమె తల్లి మిట్టపల్లి లక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సామ్యా నాయక్, విద్యార్థులు ఉన్నారు.

అంకితభావంతో పనిచేసేవారికి ఎల్లప్పుడు గుర్తింపు

నవతెలంగాణ-పాపన్నపేట : విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసేవారికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ అన్నారు. టేక్మాల్ పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేట లోని మంజీర గార్డెన్‌లో కుసంగి ఎంపీపీఎస్ ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఆకులపల్లి దుర్గయ్య ఉద్యోగ విరమణ అభినందన సభ జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ హాజరై ప్రసం గించారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఆకులపల్లి దుర్గయ్య సేవలు అభినందనీయమని కొనియాడారు. 40 ఏళ్లపాటు ఉపాధ్యా య వృత్తిలో కొనసాగుతూ పీఆర్ టీయూ సంఘంలోనే సేవలందించారని ఆయన సేవలు శ్లాఘనీయమన్నారు. మెదక్ ఎంఈఓ నీలకంఠం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, అశోక్, మెదక్ జిల్లా పీఆర్ టీయూ అధ్యక్షులు సుంకరి క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్, మాజీ అధ్యక్షులు టి రాందాస్, సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంఈఓ వీర్ సంగప్ప, హవేలీ ఘనపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ సత్యనారాయణ, మాజీ డిప్యూటీ డీఈవో సుధాకర్, టేక్మాల్ మండల నాయకులు సుబేదార్ మాన్ కిషన్, నిమ్మ రమేష్,ముక్తార్,మండల పీఆర్ టీయూ అధ్యక్షుడు ఎండి అమీరొద్దీన్, శంకర్ రావు, తదితరులు ప్రసంగించారు.

బాధిత కుటుంబాలకు మరింత భరోసా

- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, బాధిత కుటుంబాలకు మరింత భరోసానిస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దాసరి భూమయ్యకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2 లక్షల ఎల్వోసీని బుధవారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా తప్పకుండ ఆదుకుంటామన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకునే నిరుపేదలకు ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందే విదంగా కృషి చేస్తామని ఆమె అన్నారు. గ్రామానికి చెందిన ఎంతో మంది బాధిత కుటుంబాలకు సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డికి పిల్లుట్ల గ్రామస్తుల తరుపున మాజీ ఉపసర్పంచ్ చింత స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బుర్ర పెద్దపోచగౌడ్, కమ్మరి సురేష్, బోను పుల్లయ్య జనుముల గణేష్, ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్ గౌడ్, సంద్ర సీఆర్ఐ సత్యనారాయణ, దాసరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాలపై అవగాహన

- షీటీం బృందం



నవతెలంగాణ-వెల్దుర్తి

మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాలపై బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మెదక్ జిల్లా షీ టీం హెడ్ కానిస్టేబుల్ దేవదాస్, కానిస్టేబుల్ స్వరూప, గంగ మనీ, రవిల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు బాలికల పైన యుక్తవయసు వాళ్ల పైన అగయిత్యాలు జరిగితే ఏ విధంగా ఎదుర్కోవాలనే దానిపై అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్ దూరంగా ఉండాలిలని, గురువులు తల్లిదండ్రులు చెప్పే విషయాలపైన శ్రద్ధ వహించాలనే విషయాల పైన అవగాహన కల్పించారు. యుక్త వయసులో ముఖ్యంగా ఆడ పిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా దుష్ప్రవర్తన జరిగినట్లయితే వెంటనే తల్లిదండ్రులకుగాని ఉపాధ్యాయులకు గాని, షీ టీం బృందానికిగాని తెలియజేయాలని సూచించారు. పదేపదే ఫోన్లకు పరిమితం కాకుండా చదువుపై దృష్టి పెట్టి మీ ఉన్నత శిఖరాలకు చేరుకునే వరకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రుల వద్ద ఉన్న ఫోన్ కానీ మీ వద్ద ఉన్న ఫోన్ కానీ మీ పేరు మీద దుష్ప్రచారంపై మెసేజ్లు వచ్చినట్లయితే వెంటనే సంబంధిత వ్యక్తులకు తెలియజేయాలని సూచించారు. ఎవరైనా ఇతర వ్యక్తులు మీ వద్దకు వచ్చి కల్లబొల్లి మాటలతో మీపై అగయిత్యానికి పాల్పడితే వెంటనే షీ టీంకు సమాచారం చేరవేస్తే మీ పేరును గోప్యంగా ఉంచి సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు ఉన్నారు.

అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రారంభించాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం, మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బి నాగమణిలు డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా పీడీ కార్యాలయంలో సూపరింటెండెంట్ గౌరవశంకర్‌కి సంఘ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం, మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బి నాగమణి మాట్లాడుతూ జిల్లాలోని సంఘం ఆధ్వర్యంలో ప్రజల సమస్యలపై సర్వేలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే సందర్భంగా గ్రామాలలో ఉపాధి హామీ పథకం ప్రారంభించలేదని ప్రజలు తెలిపారు. వెంటనే జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సర్వేలో హవేలీ ఘనపూర్ మండలంలో నుండి తొగిట, మద్దులవాయి, కూచన్ పల్లి, బొగుడ భూపతిపూర్, ముత్తాయి కోట గ్రామాలలో ఇప్పటికీ ఉపాధి హామీ పథకం ప్రారంభించలేదని సర్వేలో తేలిందన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు పని కల్పించాలని, ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను సీనియర్ మేట్లకు కేటాయించాలన్నారు. గ్రామాలలో సర్వే అనంతరం పని ప్రారంభించుకుంటే జిల్లావ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు

కాంగ్రెస్ హయాంలోనే రోడ్లకు మహర్దశ

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లకు మహర్దశ వస్తుందని జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి అన్నారు. మండలంలోని లచ్చిరెడ్డి గూడెం గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్‌లో అన్ని గ్రామాలను సముచితంగా అభివృద్ధి పరుస్తామని ఆవుల రాజిరెడ్డి అన్నారు. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను ప్రజల అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు కోసం అధికారులు ఆదేశించడం జరుగుతుందని, రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రైతులు అధైర్యపడవద్దని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, నాయకులు మాధవరెడ్డి, దొంతి రెడ్డి నరసింహారెడ్డి, లక్ష్మీకాంతం సుధీర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్,సురేందర్ రెడ్డి, వెంకటరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్బర్, వారాల గణేష్ లచ్చిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, దుష్యంత్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, హనుమంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, వజ్జశీను,బాసంపల్లి ప్రభులింగం గౌడ్, కమలయ్యగారి వెంకటేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,ఈసారపు రాజుగౌడ్,అరుణ్ పాల్గొన్నారు.

కొత్త జాబ్ కార్డులను మంజూరీ చేయాలి

నవతెలంగాణ-టేక్మాల్

గత సంవత్సరం వలసపు కార్మికులు వలస పోవడంతో వారి జాబు కార్డులు తొలగించబడ్డాయని, ఈ సంవత్సరం జాబ్ కార్డులను పునరుద్ధరించాలని మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గత సంవత్సరం పని లేకపోవడంతో చెరుకును ఫ్యాక్టరీలకు తరలించేందుకు కూలీలుగా మారి కుటుంబంతో సహా వలస వెళ్లామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బతుకుదెరువు కోసం పొట్ట చేత పట్టుకొని వలస వెళ్తే, ఉన్న ఊర్లో జాబు కార్డులు తొలగించి తమ పొట్టలపైన కొట్టారన్నారు. మండల పరిధిలోని ముత్యాల బంధం తండా, ధన్వానికుంట తండా, ఎల్లుపేట తండా, ఎల్లుపేట, బొల్లికుంట తండా , మెట్టుగడ్డ తండ, షాబాద్ తాండ, పంప్లూర్, వెంకటాపూర్, వెంకటాపూర్ తండా, ప్రజలు బుధవారం ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి తమ గోడును వెల్లబోసుకున్నారు. ఉపాధి హామీ పనులు చేపడుతున్న ఏపీవో వెంటనే తమకు జాబ్ కార్డులు మంజూరు చేయాలని ఎంపీడీవో విట్టల్‌ను కోరారు. ఏపీవోతో మాట్లాడి సమస్యను పరిష్కారించే విధంగా స్థానికంగా గ్రామాలలోని ఉండి ఉపాధి హామీ పనులు చేసుకోవాలని ఆయన సూచించారు. జాబ్ కార్డులు పునరుద్ధరిస్తే తప్పకుండా గ్రామాల్లోనే ఉండి ఉపాధి హామీ పనులు చేసుకొని జీవనాధారం సాగిస్తామని ఎంపీడీవోకు తెలిపారు. జాబ్ కార్డులు మంజూరు చేసే విధంగా ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు.

పాముకాటుతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-పాపన్నపేట

పాముకాటుతో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు...లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన వంగపాటి నాగరాజు(53) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అప్పుడప్పుడు ఎక్కడైనా పాములు వస్తే వాటిని పట్టేవాడు. మంగళవారం సాయంత్రం కొత్తపల్లి గ్రామంలో ని అనంత పద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్‌లో పాము వచ్చింది. ఆ పామును పట్టేందుకు అక్కడికి వెళ్లి పామును పట్టే క్రమంలో చేతికి పాము కరిచింది. అక్కడే ఉన్నవారు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి సమయంలో మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
గురువారం | 13 మార్చి 2025 | www.navatelangana.com

శ్రీ చైతన్య, ఒక్లే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్ కుమార్

నవతెలంగాణ-చేర్యాల



2024-25 విద్యా సంవత్సరం పూర్తి కాకముందే వచ్చే విద్యా సంవత్సరానికి ముందస్తుగా అడ్మిషన్లు తీసుకుంటున్న చేర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య, ఒక్లే విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో అటెండర్ కన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరానికి ఇప్పటి నుంచే పుస్తకాలు అమ్మకానికి పెట్టారని,విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి పుస్తకాలు తీసుకోవాలని ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపించారు. మండల విద్యాశాఖ అధికారి ఒక్లే, శ్రీ చైతన్య విద్యాసంస్థలను తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల ఎదుట ధర్నాలు నిర్వహిస్తామని, పాఠశాలను సీజ్ చేపిస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు సంజయ్, రాకేష్ తదితరులున్నారు

రహదారి పనులను పూర్తి చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మున్సిపాలిటీ నాలుగో వార్డులోని బాలాజీ థియేటర్ నుంచి వీరభద్ర థియేటర్ వరకు అసంపూర్తిగా ఉన్న జాతీయ రహదారి పనులను పూర్తి చేయాలని చేర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరికి వినతిపత్రం అందజేశారు. పనులు పూర్తి కాకపోవడంతో మురికి కాలువలో ఉన్న నీరు రోడ్డుపైకి రావడంతో వ్యాపారస్తులతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే జాతీయ రహదారి, డ్రైనేజీ పనులు పూర్తి అయ్యేవిధంగా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 వేడుకలు

నవతెలంగాణ- సిద్దిపేటకలెక్టరేట్



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ' భేటీ బచావో బచావో భేటీ పడావో ' దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) గరీమ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రతి మహిళ ధైర్యంగా అన్ని రంగాల్లో ముందు వుండాలని, పరిస్థితిలకు అనుగుణంగా రోజు వారి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి మహిళ సాధికారత వైపు అడుగులు వేసే దిశగా ప్రతి మహిళా కూడా సమానత్వం దిశగా ముందుకువెళ్ళలన్నారు. ప్రస్తుతం మహిలలకు అందుబాటులో వున్న హక్కులను, చట్టాలను, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ చట్టం గురించి వివరించారు. అనంతరం ప్రతి విభాగంలో మహిళలకి బెస్ట్ ఎంప్లాయ్‌గా గుర్తిస్తూ, అలాగే వివిధ నైపుణ్యాలు గా విద్యార్థులకు, రిటైర్డ్ అయినా అంగన్వాడి టీచర్,హెల్పర్‌కి సన్మానం చేశారు. భేటీ బచావో భేటీ పడవో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సిగ్నేచర్ క్యాంపెయిన్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన సీఐ

నవతెలంగాణ-కొండపాక



కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తొగుట సీఐ లతీఫ్ బుధవారం పరిశీలించారు. పరీక్షల తీరును అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. సీఐ వెంట ఎస్సై శ్రీనివాస్ ఉన్నారు.

ఫైర్ సేఫ్టీ పరికరాల అందజేత

తెలంగాణ-కొండపాక



కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలకు ఫైర్ సేఫ్టీ పరికరాలను పీఏసీఎస్ చైర్మెన్ పోల్కంపల్లి నరేందర్ బుధవారం ఎంఈఓ బచ్చలి సత్తయ్యకు అందజేశారు. కుకునూరు పల్లి ఉన్నత పాఠశాల పీఎం శ్రీ పథకానికి ఎంపికైంది. పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రమాదవశాత్తు జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సేఫ్టీ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని ఎంఈఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రం, శ్రీనివాస్ పాఠశాల పిడి రాజకుమార్ తదితరులు ఉన్నారు.

బాధ్యతలు చేపట్టిన నూతన తహసీల్దార్లు

నవతెలంగాణ రాయపోల్



ప్రభుత్వం చేపట్టిన తహసిల్దార్ బదిలీలలో భాగంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ విభాగంలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రాయపోల్ నూతన తహసీల్దారుగా బదిలీపై వచ్చారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ శ్రీనివాస్ కు స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భాను ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ నాగరాజ్, సిబ్బంది అంబదాస్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మండల తహసీల్దార్‌గా జి. దివ్య బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇటీవల లక్ష్మీనారాయణ పదవీ విరమణ పొందడంతో డిప్యూటీ తహసీల్దార్ గోపాల్ రావు కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. రాయపోల్ మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన జి. దివ్య కొమురవెల్లికి బదిలీపై వచ్చారు. డిప్యూటీ తహసీల్దార్‌గా గోపాల్ రావు యధావిధిగా కొనసాగుతారని కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

ఉచిత దంత వైద్య శిబిరం

నవతెలంగాణ-నంగునూరు



సిద్దిపేటకు చెందిన శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో బుధవారం నంగునూరులోని శాంతినికేతన్ హైస్కూల్ ఉచిత వైద్య శిబిరం చేపట్టారు. 220 మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు డాక్టర్ శ్రీనివాస్ నాయక్ వైద్య బృందం ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు, టూత్ పేస్టులు అందించి దంతాల సంరక్షణ గురించి విద్యార్థులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోర లావణ్య, కరస్పాండెంట్ అంజయ్య, డాక్టర్ సాహితీ, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పాఠశాలను సందర్శించిన జిల్లా పరిషత్ సీఈఓ

నవతెలంగాణ-చేర్యాల



మండల పరిధిలోని కడవేర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా పరిషత్ సీఈఓ సీ.రమేశ్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సంద ర్భంగా పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణను చూసి మెచ్చుకున్నారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న భోజనశాల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, టాయిలెట్ తదితర నిర్మాణాలకు సంబంధించిన నిధులను విడుదల చేయాలని సీఈఓను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.చంద్ర శేఖర్‌రావు కోరారు. అనంతరం సీఈఓను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.రమేశ్, కృష్ణమూర్తి,లింగయ్య,రామకృష్ణ, కాంతీకృష్ణ, మమత, సాజీదా, అరుణ, ప్రీతి, సీఆర్‌పీ రవీందర్, దినేశ్, రమేశ్,చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణానికి చెందిన మహమ్మద్ హబీబ్‌కు రూ.60 వేల సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని చెప్పారు. గజ్వేల్ ప్రాంతంలో ఆరోగ్యం విషయంలో ఆసుపత్రికి సంబంధించిన సహాయాన్ని ప్రభుత్వం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్ యాదగిరి, మాజీ కౌన్సిల్ సభ్యు లు సమీర్, నాయకులు, తదితరులున్నారు.

25శాతం రాయితీని స్వదినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



జిల్లా కలెక్టరేట్‌లో అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, తహసీల్దార్, ఎంపీఓ, ఎంపీడీఓ, లే ఔట్ యజమానులతో అందరితో ఎల్ఆర్ఎస్-2020 పైన అవగాహన సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఎల్ఆర్ఎస్ రుసుంపై 25శాతం తగ్గింపు రాయితీ ప్రకటించిందని, కావునా రాయితీని 2025 మార్చి 31 వరకు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 2020లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు 25శాతం రాయితీ సద్వినియోగం చేసుకొని పూర్తి ఫీజు చెల్లించాలని సూచించారు. సాంకేతికత సమస్యలు ఎదురైతే పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రోహిబిషన్ ల్యాండ్, గవర్నమెంట్, ఎండోమెంట్, ఇరిగేషన్ ల్యాండ్‌లలో లే అవుట్ ఉన్నవి, చెక్ చేసుకోవాలని అధికారులకి తెలిపారు. ముందుగా లే అవుట్ యజమానులకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో మీకు ఎలాంటి డౌట్స్ ఉన్న నివృత్తిచేసుకోవాలని, మీ దగ్గర విక్రయించిన ప్లాట్ యజమానులకు ఎల్ఆర్ఎస్ తప్పనిసరిగా చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డీపీఓ దేవకీదేవి, డీటీసీపీఓ వందనం, తదితరులు పాల్గొన్నారు.

13న జరుగే ధర్నాను జయప్రదం చేయండి

- జిల్లా కమిటి సమావేశంలో మూడ్ శోభన్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 13న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని సిద్దిపేట పట్టణంలోని కార్మిక కర్షక భవన్లో తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు సల్లారపు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో ఒత్తిడి చేయాలని పార్లమెంటు సభ్యులకు, అసెంబ్లీలో తీర్మానం చేయాలని యంఎల్‌ఏ లకు వినతి పత్రాలు ఇస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో రద్దు చేసిన మూడు చట్టాల స్థానంలో జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదాను తీసుకొచ్చిందని దీనిని రద్దు చేసే వరకు ఐక్యంగా పోరాడుతామన్నారు. దేశ రైతాంగం ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ వ్యవసాయ మార్కెటింగ్ విధానాల ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల మల్లారెడ్డి, నక్కల యాదవ రెడ్డి బద్దిపడగ కృష్ణారెడ్డి, కనుక చారి తిప్పారపు శ్రీనివాస్, నాయకులు ఆముదాల నర్సిరెడ్డి, కాశెట్టి ఆంజనేయులు, బాల్ రెడ్డి, ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బకాయి పడిన కార్మికుల జీతాలు వెంటనే ఇవ్వాలి

- ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయింపు
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య
- ఆర్డీవో ఈవో, డీఎల్‌పీఓకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులందరికీ బకాయి పడిన వేతనాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో బకాయి పడిన జీతాలు ఇవ్వాలని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి గేటు ముందు బైటాయింపు చేశారు. అనంతరం ఆర్డిఓ ఏవో డివిజనల్ పంచాయతీ అధికారి లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల పరిధిలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సుమారు మూడు నుండి ఐదు నెలల వేతనాలు రాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వస్తున్న రూ.9500తో నెల గడవడం లేదని జీతాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం జీతాలు వస్తాయని చెబుతూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. వెంటనే జీతాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిచో విధులు బహిష్కరించి ఆందోళన చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఆర్డీవో ఏవో మాట్లాడుతూ.. రెండు మూడు రోజులలో వేతనాల సమస్య పరిష్కారం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు సందిటి రంగారెడ్డి, గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు దశరథ్, బెజగామ స్వామి, మహాలక్ష్మి, నగేష్, బాలమణి నరసింహులు, బాబురావు, కనకయ్య, బాబు, ఎల్లయ్య లక్ష్మి సీఐటీయూ నాయకులు మల్లేష్ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- కాస్గల్ సొసైటీ చైర్మెన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్‌లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులందరూ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.7280 విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతుల సంక్షేమానికి సొసైటీ అనేక రకాలుగా కృషి చేస్తుందన్నారు. కొనుగోల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులందరూ ధాన్యాన్ని కల్లాల వద్దనే ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురావాలని చెప్పారు. ప్రయివేటు వ్యాపారులను నమ్మి రైతులు ఎవరు మోసపోవద్దని పేర్కొన్నారు. మంగళవారం ఒక లారీ ధాన్యాన్ని విక్రయించి మిల్లుకు తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, సీఈఓ గంగారెడ్డి, రైతులు బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు హాజరు కానందున జ్యుడీషియల్ రిమాండ్

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం దర్గపల్లి గ్రామానికి చెందిన ఆసర్ల యాదయ్యను అదుపులోకి తీసుకుని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివ రాలు.. యాదయ్య పైన 2021లో పీఎస్ రాజగోపాల్ పేట నందు కేసు నమోదు అవ్వగా కోర్టు నందు పెషీలు నడు స్తుండగా, పెషీలు హాజరు కావడం లేదన్నారు. కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేయగా, బుధవారం ఉదయం 9 గంటల సమయంలో అదుపులోకి తీసుకొని కోర్టు నందు హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపడం జరిగిందని పేర్కొన్నారు.

విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-గజ్వేల్

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవులపల్లి మహేందర్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో మొదటి పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసారన్నారు. నిధులు కేటాయించకుండా విద్యావ్యవస్థను గత ప్రభుత్వం అధోపాతాలానికి తొక్కితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే దారిలో వెళ్తున్నదన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా స్వయంగా విద్యా శాఖను తన వద్దే ఉంచుకొని కూడా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరకొర నిధులను విద్యారంగానికి కేటాయించి ఉద్దేశపూర్వకంగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాలను నిర్వీర్యం చేస్తున్న వైఖరిని మార్చుకొని ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించి పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా అడుగులు వేయాలన్నారు. లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగర ఉపాధ్యక్షుడు నవీన్, సుజిత్, దావల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. సకలజనులు పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మొదటి పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసారన్నారు. నిధులు కేటాయించకుండా విద్యావ్యవస్థను గత ప్రభుత్వం అధోపాతాలానికి తొక్కితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే దారిలో వెళ్తున్నదన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా స్వయంగా విద్యా శాఖను తన వద్దే ఉంచుకొని కూడా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాడన్నారు. నిధులు కేటాయించి, పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా అడుగులు వేయాలన్నారు. లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.







నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రెహమాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటా యిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. 24-25 ఆర్థిక సంవ త్సరం బడ్జెట్ లో కేవలం 6.3 శాతం నిధులు కేటాయించి, హామీని తుంగలో తొక్కిందన్నారు. ప్రారంభమైన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎగొండ, జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, పోతరాజు శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, బెజ్జంకి తిరుపతి, దశరథం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణిందర్, అంబేద్కర్ జోనల్ ఇంచార్జి అనీష్, నగర ఉపాధ్యక్షులు భాను, నగర సంయుక్త కార్యదర్శి రాకేష్, హరికృష్ణ, శ్రావణ్, మైపాల్ పాల్గొన్నారు.

రద్దైన రోడ్ల పనులకు అనుమతులు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-నంగునూరు, సిద్దిపేట



సిద్దిపేట నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు అయిన బీటీ రోడ్ల నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ పనులను రద్దు చేసారని, రద్దు అయి ఆగిపోయిన పనులకు ప్రారంభించాలని ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పనులు కక్ష పూరితంగా రద్దు చేసిన పనులు అపారని, నియోజకవర్గంలో గత ప్రభు త్వంలో బీటీ రోడ్ల నిర్మాణాలకు రూ.45 కోట్లు మంజూరు చేశామని, ఈ ప్రభుత్వం రాగానే అ రోడ్ల పనులు రద్దు చేశా రన్నారు. ఈ సందర్భంగా ఆ రద్దు చేసిన పనులకు అను మతులు ఇచ్చి పనులు ప్రారంభం చేయాలనీ రాష్ట్ర ప్రభు త్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. దీంతో పనులు ప్రారంభించాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. వేంటనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఫలించిన హరీశ్‌రావు కృషి.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు అయిన 18 బీటీ రోడ్ల పనులు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రద్దు చేసింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ప్రజల పక్షాన సంబంధిత మంత్రికి, ఉన్నతాధికారులకు పలుమార్లు లేఖలు పంపారు. వారి దృష్టికి తీసుకెళ్లారు. హరీశ్‌రావు చొరవ కృషి ఫలితంగా నేడు రద్దు అయిన పనులకు అనుమతులు లభించాయి.

వీఆర్‌ఏ వారసులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

- అమ్ముల బాల్ నర్సయ్య వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు
- వీఆర్‌ఏల సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మిద్దె కిష్టయ్య

నవతెలంగాణ-కొండపాక



వీఆర్‌ఏ 61 ఏండ్లు వయసు పైబడిన వీఆర్‌ఏ వారసులకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని, మరణించిన వీఆర్‌ఏల వారసులకు కారుణ్య నియామకాలు చేయాలని పోరాటం చేస్తుంటే ఇతరులను అక్రమ అరెస్టులు చేయటం ఏమిటని ఆ అరెస్టులు ఆపాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (వీఆర్‌ఏ)రాష్ట్ర మాజీ అధ్యక్షులు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య, వీఆర్‌ఏల సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మిద్దె కిష్టయ్యలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్‌ఏల పోరాట ఫలితంగా వీఆర్‌ఏ లందరినీ వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లోకి ప్రమోషన్ కల్పించి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌ఏల సమస్యలు గత 20 నెలల నుండి పెండింగ్లో ఉన్నాయని, వీఆర్‌ఏల వారసులకు నియమాకాలను వెంటనే చేపట్టాలని కోరారు. 61ఏండ్లు వయసు పైబడిన 3,797 మంది వీఆర్‌ఏల వారసులను వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని కోరారు. 20 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 342 మంది వీఆర్‌ఏలు వారి వారసులకు కారుణ్య నియా మకాలు చేపట్టాలన్నారు. అప్పులు తీరలేక వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈ మరణాలన్నింటికీ కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి అరెస్టులు జరగకుండాచూడాలని కోరారు. వీఆర్‌ఏలు చేస్తున్న పోరాటం న్యాయ బద్ధమైనదని వారి సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని లేనిపక్షంలో వారికి వారి పోరాటానికి మద్దతు ఉంటుందన్నారు

రావూస్ పాఠశాలను సీజ్ చేయాలి

- విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన వివిధ విద్యార్థి సంఘాలు

నవతెలంగాణ-సిద్దిపేట



నిబంధనలకు విరుద్ధంగా, పరిమితికి మించి విద్యా ర్థులను తరలిస్తున్న రావూస్ పాఠశాల బస్సులను సీజ్ చేయాలనీ, పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యు, డిఎస్‌యు, డీబీఎఫ్ సంఘాల నాయకులు సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధి కారికి, ఎంఈవోలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రశాంత్, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ లు మాట్లా డుతూ.. డ్రైవర్ నిర్లక్ష్యం, పరిమితికి నుంచి విద్యార్థులను తరలిస్తుండగా చిన్నకోడూరు వద్ద రావుస్ ప్రయివేటు పాఠశాల బస్సు బోల్తా పడిందని, ఆర్టిఓ, విద్యాశాఖ అధి కారుల పర్యవేక్షణ లోపం వల్లే తరచు ఇలాంటి ఘటనలు జరుగుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా బురుజు వద్ద కమర్షియల్ బిల్డింగ్‌లో రావూస్ పాఠశాల నిర్వహిస్తున్నారని, గతంలో ఎన్నోసార్లు విద్యాశాఖ అధికా రులకు ఫిర్యాదు చేసిన కనీస చర్యలు తీసుకోలేదని మండి పడ్డారు. ఈ విషయంపై ఆర్టీవో అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల అభి షేక్ భాను, అముదాల రంజిత్ రెడ్డి, ధర్మ స్టూడెంట్స్ యూ నియన్ జిల్లా కన్వీనర్ కాసర్ల యాదగిరి, డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పయనీర్ విత్తనాలపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-దౌల్తాబాద్



పయనీర్ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించామని పయనీర్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం దౌల్తబాద్ మండలం నర్సంపేట గ్రామంలో కార్టేవ అగ్రిసైన్స్ కంపెనీకి చెందిన పయనీర్ బ్రాండ్ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనం రకం పీ3302 రైతు శివంది నాగరాజు పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్ర ప్రదర్శనకు హాజరైన రైతులు నాగరాజు మొక్కజొన్న పంట చూసి హర్షం వ్యక్తం చేశారు. వచ్చే సంవత్సరం వర్షాధారంగా పయనీర్ పీ3302మాత్రమే సాగు చేయాలని నిర్ణయించుకున్నారు. పి 3302 రకం ఎకరానికి 40 క్వింటాల్ల దిగుబడి వస్తుందన్నారు. పి3302 ప్రతికూల పరిస్థితుల్లో కూడా అత్యధిక దిగుబడి యిస్తుందన్నారు. అలాగే కొత్త హైబ్రిడ్ పి35105 అనే రకం వచ్చే వర్షాకాలంలో సమానమైన కండేలు, గాలి వానలకు పడిపోని రకం, నాణ్యమైన గింజ రంగు కలిగి ఉండటం వలన మంచి దిగుబడి వస్తుందనీ తెలిజేశారు. ఈకార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు భానుప్రకాశ్, సంగమేశ్వర ట్రేడర్ నాగప్ప, హిమాలయ ట్రేడర్ బునరీ సంజయ్, వ్యవసాయ విస్తరణ అధికారి, రైత్కుతులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ అండ్ ఫైనాన్సులో ఉచిత శిక్షణ

- టీజీ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ దయాసాగర్

నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రెనింగ్ ఇన్సిట్యూట్‌లో బ్యాంకింగ్ అండ్ ఫైనాన్సులో ఒక నెల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రెనింగ్ ప్రోగ్రాం ఇస్తున్నారని టీజీ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ దయాసాగర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచనల మెరకు ట్రెనింగ్ ప్రోగ్రామ్ పూర్తయిన తర్వాత ప్రైవేట్ బ్యాంకుల్లో ప్లేస్మెంట్ కల్పిస్తారనీ, డిగ్రీ పూర్తయిన 26 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అభ్యర్థులు మార్చి 15 నుంచి ఏప్రిల్ 8 వరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునీ తెలిపారు. పై శిక్షణకు బీసీ అభ్యర్థులు అర్హులనీ, ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ఏప్రిల్ 12న ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తారనీ తెలిపారు. ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మంది అభ్యర్థులను ఎంపిక చేస్తారనీ, మరింత సమాచారం కొరకు 040-29303130 ని సంప్రదించాలనీ సూచించారు.

టీజీఐఐసీ భూ సేకరణపై సమీక్ష సమావేశం



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో టీజీఐఐసి వారికీ కేటాయించిన భూముల భూసేకరణ ప్రక్రియ గూర్చి జిల్లా టీజీఐఐసీ, రెవెన్యూ, సర్వే అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆయా మండలాల్లో భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చెయ్యాలని సూచించారు. మండలాల వారీగా తహసీల్దార్, సర్వే అధికారులు కేటాయించిన ప్రభుత్వ, పట్టా, అసైన్డ్ భూములు ఎన్నో వెరిపై చెయ్యాలని అలాగే భూసేకరణ కి సంబంధించి ఎస్టిమేట్ జెనరేట్ చేసి టీజీఐఐసి అధికారులకు పత్రాలు అందించాలని తెలిపారు. భూసేకరణ పూర్తి కాగానే భూమి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకోవాలని టీజీఐఐసీ అధికారులకి తెలిపారు. కొన్ని భూముల వివరాలు పాత విధానం లో ఉన్నందున కొత్త భూసేకరణ వివరాల ప్రకారం పత్రలు తయారు చేసుకోవాలి. భూసేకరణను డ్రోన్ ద్వారా కొలతల తీసుకుంటే సులభంగా వేగంగా అవుతుందని తెలిపారు. ఈ మొత్తం ప్రాసెస్ ఆర్డీవోలు ఎల్లప్పుడూ పర్యవేక్షణ చెయ్యాలి. ఈ సమావేశంలో ఆర్డీఓలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

5

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 13 మార్చి 2025 | www.navatelangana.com

ఏడాదికి ఒకసారైనా కండ్ల పరీక్షలు చేయించుకోవాలి

-ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ శాంతి

నవతెలంగాణ-సిద్ధిపేట



40 ఏండ్లు పైబడిన వారు ప్రతి ఒక్కరు ఏడాది ఒకసారి అయినా కండ్ల పరీక్షలు అన్ని రకాలు చేయించుకోవాలని, కంటిచూపు పోతే తిరిగి రావడం కష్టమని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శాంతి ప్రజలకు సూచించారు. గ్లాకోమా డే సందర్భంగా బుధవారం ఆస్పత్రి వద్ద ఆప్తమాలజి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్లాకోమా వ్యాధి అనేది మనకు తెలువకుండానే వస్తుందన్నారు. దాని మూలంగా కంటిచూపు పోతుందని, నివారణ ఒకటే మార్గమన్నారు. గ్లాకోమా వ్యాధిపై వారం రోజులు అవగాహన కార్యక్రమాలు తమ వైద్యులు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజి డిపార్ట్మెంట్ వైద్యులు, పీజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని నాచారం గ్రామ ఉన్నత పాఠశాలలో రోటరీక్లబ్ బంజారాహిల్స్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్, పాఠశాలలో మిని వాటర్ ప్లాంట్‌ని ఏర్పటు చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థులకు, పాఠశాలకు సాయం అందించడం రోటరీ క్లబ్ మెంబర్లుగా సంతోషంగా ఉందన్నారు. రోటరీ క్లబ్ నిర్వాహకులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

బీటీ రోడ్డుకు నిధుల మంజూరి పట్ల హర్షం



నవతెలంగాణ-నంగునూరు

సిద్దన్నపేట నుంచి రాంపూర్ వరకు సుమారు 3.20 కోట్లతో బీటీ రోడ్డుకు నిధులు మంజూరు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. దశాబ్దాలపాటు రైతుల కలను నెరవేర్చినందుకు గాను రైతులు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు. అదే విధంగా మండల నాయకులకు కూడా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మల్లేశం, మల్లారెడ్డి, కనకా రెడ్డి, సతీశ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, తిరుమల రెడ్డి, కొటేశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

అనారోగ్యంతో నిర్వాసితుడు మృతి

-కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



ఆర్అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామానికి చెందిన నాయిని మల్లేశం (57) గత 20 ఏండ్లుగా గజ్వేల్ ప్రాంతంలో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం తనకు వారసత్వంగా వచ్చిన ఇల్లు పొలము జాగా అన్ని పోవడంతో ఇక్కడ వ్యాపారం దెబ్బతిని పెట్రోల్ బంకులో కార్మికునిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అతనికి రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నష్టపరిహారం రాకపోవడంతో ఇటీవల గత కొన్ని రోజుల నుంచి తీవ్ర నిరాశకు లోనై మనోవేదనకు గురై ఆరోగ్యం క్షీణించి చనిపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి దృష్టికి వారి కుటుంబ పరిస్థితి ముంపు బాధితుల పరిస్థితి వివరించి ఆ కుటుంబాలను ఆదుకునే విధంగా మీరు చర్యలు తీసుకోవాలని కోరగా నర్సారెడ్డి సానుకూలంగా స్పందించారు.

జాబ్ మేళాకి విశేష స్పందన

నవతెలంగాణ-గజ్వేల్



స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటోనామస్)లో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకి విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కళాశాల టీఎస్ కెసి ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జాబ్ మేళాలో హైదరాబాద్ చెందిన ముతూట్ ఫైనాన్స్ కంపెనీ వారు పాల్గొన్నారు. ఇందులో గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు 73 మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ మినీజాబ్ మేళాలో 16 స్థానిక నిరుద్యోగ అభ్యర్థులు సంస్థలోని వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముతూట్ ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు గంగాధర్, శంకర్, టీఎస్ కేసీ కోఆర్డినేటర్ డా. కవిత, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి వెంకటేష్, ప్లేస్ మెన్ట్ అధికారి డా. విజయ భాస్కర్ రెడ్డి, టి ఎస్ కే సి మెంటర్ జబ్బర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



నవతెలంగాణ-రాయపోల్

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగిందని బీఎస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం ముబారస్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకారంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సర్వుగారి యాదవరెడ్డి, యాదగిరి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బండారు దేవేందర్, మాజీ ఎంపీటీసీ తిరుపతి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడు అరెస్ట్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఒక యువతిని నమ్మించి మోసం చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూటౌన్ సీఐ ఉపేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట పట్టణం నాసర్‌పురాకు చెందిన మొహమ్మద్ అన్వర్, కేసీఆర్ నగర్‌కి చెందిన ఒక యువతిని ప్రేమిస్తున్నానని చెప్పి, పెళ్లి చేసుకుంటానని మాయమాటలతో నమ్మించి, ఆ అమ్మాయి పెళ్లి చేసుకోమ్మని కోరగా, పారిపోయాడని, ఆ అమ్మాయి పిర్యాదుతో కేసు నమోదు చేసుకుని, బుధవారం నిందితుడిని క్రైం సిబ్బంది కనకారాజు, సుధకర్, ప్రశాంత్‌లతో కలిసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

ద్విచక్ర వాహనం, కారు ఢీ కొని వ్యక్తి మృతి


నవతెలంగాణ-దౌల్తాబాద్



(ఫైల్)

ద్విచక్ర వాహనం కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన దౌల్తాబాద్ మండలం నర్సంపేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు.. నర్సంపేటకు చెందిన వనం రాజు (35) అనే వ్యక్తి తన అత్తగారి గ్రామం అయిన రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామానికి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో మల్లేశంపల్లి నర్సంపేట గ్రామాల మధ్య ద్విచక్ర వాహనం కారు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వనం రాజుకు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. గజ్వేల్ తరలించే క్రమంలోనే 108 వాహనంలోనే రాజు మృతి చెందినట్లు వారు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా మృతుడు రాజుకు భార్య రమ్య, ఇద్దరు కుమారులు ఉన్నారని సమాచారం. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పాతాళానికి గంగా..



- బోరున విలపిస్తున్న అన్నదాతలు
- భారీగా పడిపోయిన భూగర్భ జలాలు
- బోర్ల కోసం తల్లాడుతున్న రైతన్నలు
- వేసిన బోర్లలో 80 శాతం విఫలం
- అమాయకత్వంతో అప్పులు
- జ్యోతిష్యులతో రైతుల బేజారు

అందరికీ అన్నం పెట్టే అన్నదాత అపర భగీరథ ప్రయత్నం చేస్తూ పాతాళానికి పైపులు వేసి గంగాజలంను పైకి తెచ్చేందుకు పడరాని పాటలు పడుతున్నాడు. ఒకచోట ఫెయిల్ అయితే మరోచోట పడుతుందేమో..! కనీసం ఇంకా 10 ఫీట్ల లోతు వేస్తే నీళ్లు వస్తాయి ఏమో..! అని ఆశతో రైతులు ప్రాణాలను పెట్టుబడిగా పెట్టి బోర్ల మీద బోర్లు వేస్తున్నారు. గ్రామాల్లో వేసిన బోర్లలో భూగర్భ జలాలు అడుగంటడంతో 80 శాతం వరకు బోర్లు నీరు రాక విఫలం అవుతున్నాయి. అన్నదాత కష్టాలు అన్ని ఇన్ని కావు, భూమిని కుట్లు తూట్లుగా పొడిచి నెలవారిన నేలలో నీళ్లు పారించే ప్రయత్నాలు చేస్తున్నారు. అందిన చోట అప్పులు చేసి బోర్ల మీద బోర్లు వేస్తున్నారు. రెండు మూడు ఎకరాలు ఉన్న సన్న చిన్న రైతులు కూడా బోర్లు వేస్తూ అప్పుల పాలవుతున్నారు.

నవతెలంగాణ-కొండపాక

మండల వ్యాప్తంగా రైతులు వేలాది ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. వర్షాభావ పరిస్థితుల వల్ల చెరువులు కుంటలు ఎండిపోయాయి. వ్యవసాయానికి బోర్లే ఆధారంగా మారాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో మండలంలోని కొన్ని గ్రామాలలో సుమారు 100 ఫీట్లకు నీళ్లు వస్తుంటే మరికొన్ని గ్రామాల్లో 200 నుంచి 300 ఫీట్ల వరకు నీళ్లు వస్తున్నాయి. ప్రతి ఏడాది వేసవికాలం వచ్చిందంటే గ్రామాలలో రైతులు వందలాది బోర్లు వేస్తున్నట్లు సమాచారం. వేసిన బోర్లలో 80 శాతం పైగా బోర్లు విఫలం అవుతున్నాయి.

అమాయకత్వంతో అప్పులు

నిపుణులైన జియాలజిస్టులు రైతులకు అందుబాటులో లేకపోవడమే ఎందుకు కారణం. రైతులు బోర్లు వేసుకోవడంలో శాస్త్రీయత ఉండదు. భూగర్భ జలాల నిల్వలు ఎక్కడ ఉన్నాయో ఎంత లోతులో ఉన్నాయో నిర్ధారణ చేసి ఆ తర్వాత బోరు వేసుకుంటే అన్నదాతలకు కొంత ఉపశమనం ఉంటుంది. కానీ పరిస్థితి అలా లేదు జియాలజిస్టులు అంటే ఎవరో కూడా రైతులకు తెలియని పరిస్థితి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కూడా అలానే ఉంది. ఇక రైతులను పట్టించుకునేవారు మాత్రం లేరు రైతులు అమాయకత్వంతో ఒక బోరు పడకపోతే రెండో బోరైన పడకపోతుందా..! మూడోదైన కాకపోతుందా అని ఆలోచనతో బోర్ల మీద బోర్లు వేసి అప్పుల పాలవుతున్నారు

జ్యోతిష్యులతో రైతుల బేజారు

రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొత్త దేవుళ్ళు బయలుదేరుతున్నారు. చేతిలో కర్రతో ఒకరు కొబ్బరికాయతో మరొకరు నిమ్మకాయతో ఇంకొకరు ఇలా పంట పొలాల్లో భూగర్భ జలాలను చూపిస్తామంటూ మాయమాటలు చెప్పి మోసగిస్తున్నారు. కుంకుమ బొట్టు పెట్టి కర్ర బుల్ల పట్టుకొని పొలంలో ఐదారు బోరు పాయింట్లు చూపిస్తున్నారు. నీళ్లు పడితే అతడి క్రెడిట్ లేదంటే రైతు దురదృష్టం మోసగాళ్ల మాయలో పడి రైతులు తమ ఆర్థిక స్థితిని మరిచిపోయి బోర్లు వేస్తున్నారు. ఏ రైతులను పలకరించిన కనీసం రెండు కంటే ఎక్కువ బోర్లు వేయించని వారు మాత్రం లేరు.

క్వాలిటీ, క్వాంటిటీకి ప్రాధాన్యత

- కల్తీ లేని పెట్రోల్ లభ్యం
- పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

రాష్ట్ర పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన పెట్రోల్ పంపులు క్వాలిటీ క్వాంటిటీకి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఎటువంటి కల్తీ లేకుండా పెట్రోల్ లభిస్తుందని కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలో నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంకును సీపీతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ పెట్రోల్ పంపు ద్వారా వచ్చే ఆదాయం పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది, వెల్ఫేర్ కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ కన్వెన్షన్ ద్వారా వచ్చే ఆదాయం కూడా పోలీస్ వెల్ఫేర్ సొసైటీకే వినియోగిస్తామన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులో స్వచ్ఛమైన పెట్రోల్ లభిస్తుందని సిద్దిపేట పట్టణ ప్రజలు ప్రముఖులు వ్యాపారస్తులు బంకును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

గత ప్రభుత్వ హయాంలో సిద్దిపేట నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అయితుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజలహరి కృష్ణ అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి పరిధిలోని రామచంద్ర నగర్‌లో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు ఎస్‌డీఏఫ్ నిధులతో మూడు లక్షల రూపాయల బోర్‌లు వేయడానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రజలకు మౌలిక అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామాలలో సమస్యలు ఏమి ఉన్న కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని కార్యక్రమాలకు ఆకర్షితులైన ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కలీముద్దీన్, షాబుద్దీన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మానసిక ధైర్యంతో ముందుకెళ్లాలి : జిల్లా విద్యాశాఖ అధికారి

నవతెలంగాణ-సిద్దిపేట



వికలాంగులు మానసిక ధైర్యంతో ముందుకెళ్లాలని, తప్పుడు ఆలోచనలు ఉన్న వారే నిజమైన వికలాంగులని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం సమగ్ర శిక్షా సిద్దిపేట జిల్లా శాఖ, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ఆగస్ట్ 2024 లో నిర్వహించిన దివ్యంగుల గుర్తింపు శిబిరంలో గుర్తించ బడిన 57 మంది దివ్యంగులకు ఉచిత ఉపకరణాలు స్థానిక టీటీసీ భవన్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపకరణాలు తప్పని సరిగా ఉపయోగించాలని, అందరూ మానసికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినటర్ రంగనాథ్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామస్వామి, డాక్టర్స్ రంజిత్ రెడ్డి, వివిధ మండలాల ఐ ఆర్ ఈ పి లు, దివ్యంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయండి

- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ మండలంతో పాటు దుబ్బాక నియోజకవర్గం, సిరిసిల్ల నియోజకవర్గం లోని పలు గ్రామాల రైతులకు వరప్రధాయని అయిన కూడవెల్లి వాగులోకి వెంటనే నీటిని విడుదల చేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ కోరారు. బుధవారం కూడవెల్లి వాగు పరివాహక ప్రాంతం పొడవునా వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట పొట్టకొస్తున్న ఈ దశలో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందని, నీళ్లకోసం రైతులు ఆశగా ఎదిరి చూస్తున్నారన్నారు. వాగులో నీళ్లు ఇంకిపోవడంతో వాగునీటి మీద ఆధారపడి పంట వేసుకున్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. అధికారులు, మంత్రి చొరవ చూపి వెంటనే నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో రైతంగం పక్షాన పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ధూమపానానికి దూరంగా ఉండాలి : దంత వైద్యులు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



ధూమపానం వల్ల ఊపిరితిత్తులు, గొంతు క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయని ప్రముఖ దంత వైద్యులు అరవింద్ కుమార్ అన్నారు. నో స్మోక్ డే సందర్భంగా తెలంగాణ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆరోగ్యం పట్ల నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ధూమపానం వల్ల రక్తప్రవాహంలో ఆక్సిజన్ లేకపోవడం వల్ల చిగుళ్ళు ప్రభావితమవుతాయన్నారు. కాబట్టి సోకిన చిగుళ్ళు నయం కాలేవన్నారు. ధూమపానం వల్ల దంత ప్లేక్ ఎక్కువగా ఉంటుంది. అలాగే ధూమపానం చేయని వారి కంటే చిగుళ్ల వ్యాధి త్వరగా తీవ్రమవుతుందన్నారు. విద్యార్థులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలునిర్వహించి అవసరమైన విద్యార్థులకు ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు రామ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి, రాజనర్సయ్య, కిరణ్, గోవర్ధన్, శ్రీనివాస్, సరిత తదితరులు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : మార్కెట్ కమిటీ చైర్మెన్

నవతెలంగాణ-కోహెడ



మహిళలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని మార్కెట్ కమిటీ చైర్మెన్ బోయిని నిర్మల జయరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన మహిళా శక్తి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక ఎదుగుదలతో కుటుంబం ఆనందంగా ఉంటుందన్నారు. మహిళలు ఉచితబస్సు ప్రయాణంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బస్వరాజు శంకర్, మాజీ సర్పంచ్ భీంరెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బోయిని అశోక్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చింతకింది శంకర్, రాగుల శ్రీనివాస్, గాజుల వెంకటేశ్వర్లు, గూడ స్వామి, భైరి సుధాకర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇద్దరమ్మ ఇండ్లు : కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఐలయ్య

నవతెలంగాణ-అక్కన్నపేట



ఇడ్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తోందని అక్కన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. బుధవారం కుందన్వానిపల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో కుందన్వానిపల్లి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తామన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కనీసం పేదలకు ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. కాంగ్రెస్ తోనే సొంత ఇంటి కథ నెరవేరుతుందని తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో పేదలకు ఇండ్లు వస్తుంటే తట్టుకోలేని ప్రతిపక్షాలు పిచ్చి పట్టిన వారిలా మాట్లాడడం మానుకోవాలని అన్నారు. ఇప్పటికే కుందన్ వానిపల్లిలో 150 ఇళ్లు మంజూరు కాగా, 42 ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని ఐలయ్య తెలియజేశారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-సిద్ధిపేట



వాసవి క్లబ్, వనిత క్లబ్, వాసవి క్లబ్ యూత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, హోలీ పండుగ వేడుకలను స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లో ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో సేవ చేస్తున్న మహిళలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాదేవి, మాజీ జెడ్పి చైర్పర్సన్ రోజా శర్మ, ప్రముఖ చర్మవ్యాధి డాక్టర్ అలేఖ్య, గైనకాలజిస్ట్ డాక్టర్ సువాసి, రమాదేవిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాదేవి మాట్లాడుతూ.. పూర్వకాలంలో లాగా వంటింటికి పరిమితం కాకుండా, మహిళలు తలుచకుంటే ఏదైనా సాధిస్తారని, ప్రతి ఒక్క రంగంలో స్త్రీ ముఖ్య పాత్ర వహిస్తూ, అన్ని రంగాలలో వారి విధులను చక్కగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్నవారికి వాసవి క్లబ్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నందుకు క్లబ్ కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్, ఐపీసీలు గంప కృష్ణమూర్తి, పుల్లూరి శివకుమార్, జిల్లా వైస్ గవర్నర్ మాంకాల నవీన్ కుమార్, రీజియన్ చైర్మెన్ పుల్లూరి శశాంక్, రీజియన్ సెక్రటరీ తోడుపునూరి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-చేర్యాల



తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని బుధవారం తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా మాజీ సర్పంచ్ లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, ముస్త్యాల మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామన్నామని, తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ముస్త్యాల మాజీ సర్పంచ్ తోపాటు వీరన్న పేట, కొత్త దొమ్మాట, ఆకునూరు, కడవేరుగు, పోతిరెడ్డిపల్లి గ్రామాల మాజీ సర్పంచ్ లు కొండపాక బిక్షపతి, సొంటి రెక్కల బిక్షపతి, చీపురు రేఖ, కొమ్ముల స్వప్న, కత్తుల కృష్ణవేణి ఉన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

సర్పంచులకు పెండింగ్ బిల్లులు వెంటనే రిలీజ్ చేయాలని ఛలో అసెంబ్లీకి తరలి వెళ్తారనే ఉద్దేశంతో ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా సర్పంచులను అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వంజారి శ్రీనివాస్, స్వరూప బుచ్చయ్యలు మాట్లాడుతూ.. పెండింగ్ ల ఉన్న బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే లేకుంటే సర్పంచ్ అంతా ఏకమై గ్రామ గ్రామాల్లో ధర్నాలు చేపడతామని తెలిపారు. మొద్దు నిద్రలో ఉన్న రేవంత్ రెడ్డి వెంటనే పెండింగ్లో ఉన్న సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఆయనతోపాటు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

అరెస్టు చేసిన మాజీ సర్పంచ్‌లను బేసిరత్తుగా వెంటనే విడుదల చేయాలని మండల తాజా మాజీ సర్పం చుల ఫోరం ఉపాధ్యక్షులు బొడ్డు నర్సింలు యాదవ్ అన్నారు. బుధవారం అసెంబ్లీలో బడ్జెట్ సమా వేశాల సందర్భంగా తాజా మాజీ సర్పంచ్లను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచుల పదవీ కాలం పూర్తయి నేటికీ 13 నెలలు గడుస్తున్న పెండింగ్ బిల్లులు ఈ ప్రభుత్వం విడుదల చేయకపోవడం చాలా బాధాకరం అన్నారు. గత ప్రభుత్వం బిల్లు లు చెల్లించ పోవడంతో ఎంతో మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది సర్పంచులు అప్పుల పాలయ్యారని మండిపడ్డారు. గత ప్రభుత్వమే సర్పంచులను మోసం చేస్తే ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చి 15 నెలలు గడు స్తున్న ఒక పైసా గ్రామ పంచాయతీలకు విడుదల చేయలేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఇదే విధంగా అవలంబిస్తే రాబోయే రోజుల్లో ప్రతి సర్పం చ్ తిరగబడి ఈ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టే రోజు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. ఈ వచ్చే ఎలక్షన్లోనైనా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇప్పటి కైనా సర్పంచుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిక్కుడు చంద్రం, బిక్కనూరి రజిత శ్రీశైలం, మంగ, రేణుక, నర్సింలు, తదితరులున్నారు.









నవతెలంగాణ-నంగునూరు

మాజీ సర్పంచుల బిల్లులు చెల్లించాలని బుధవారం ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్ళకుండా రాజగోపాల్ పేట పోలీసులు అడ్డుకున్నారు. నంగునూరు మండలం మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని స్పష్టం చేశారు.

నవతెలంగాణ-కొండపాక

గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఛలో హైదరాబాద్ కార్యక్రమం నేపథ్యంలో మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. మంగోల్ ,తిమ్మారెడ్డిపల్లి, బందారం,మర్పడగ, రాంపల్లి తదితర గ్రామాల సర్పంచుల ను కుకునూరుపల్లి, త్రీ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని సాయంత్రం పంపించారు.

డీసీసీబీ చైర్మెన్‌కి పితృ వియోగం


రాంరెడ్డి (ఫైల్)

నవతెలంగాణ-కొండపాక

డీసీసీబీ చైర్మెన్ చిట్టీ దేవేందర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి (80) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యానికి గురై మృతి చెందగా కొండపాకలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. రాంరెడ్డి మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ బీఆర్ఎస్ ఇన్చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, తొగుట సీఐ లతీఫ్ , ఎస్ఐ శ్రీనివాస్, తహసిల్దార్ దిలీప్ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పరామర్శించారు.

మహంకాళి అమ్మవారి వార్షికోత్సవం



నవతెలంగాణ-మిరుదొడ్డి

మండలంలోని ధర్మారం గ్రామంలో మహంకాళి దేవి వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని రెడ్డి, మున్నూరు కాపు సంఘం సభ్యులు తెలిపారు. ఈనెల 13న నుంచి 15న వరకు వార్షిక ఉత్సవాలు కొనసాగుతాయన్నారు. 13వ తేదీన పోచమ్మ బోనాలు, 14వ తేదీ సాయంత్రం శ్రీ మహంకాళి అమ్మవారికి బోనాల ఊరేగింపు ఉంటుందన్నారు. 15వ తేదీన శ్రీ మహంకాళి కల్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కోడెల రాజు



నవతెలంగాణ-కొండపాక

వై వై ఎస్ ఆర్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధిగా కోడెల రాజును నియమించారు. పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి రాష్ట్ర లా అధికార ప్రతినిధి శ్యామల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు . ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి అధికార ప్రతినిధిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నా నియామకానికి కృషి చేసిన సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ గుప్తా కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటుతాం..

-సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు శంకర్ ముదిరాజ్



నవతెలంగాణ-గజ్వేల్

వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని బీజే పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం అధ్యక్షులుగా ఎన్నికైనందుకు గజ్వేల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించుకోవాలని సూచించారు. అంతేకాకుండా కాంగ్రెస్ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఒత్తిడి వచ్చే కార్యక్రమాలను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్ పేట-భూంపల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భూంపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తరగతి గదుల్లో పాఠాలు చెప్పడం చాలా సంతోషకరంగా ఉందని ఉపాధ్యాయులైన విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి దోమకొండ అంజయ్య , భూంపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బి. రాజేందర్ కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. స్వయం పాలన దినోత్సవ కార్యక్రమంలో డీఈఓగా నందాల భాను గౌడ్, ఎం.ఈ.ఓగా పర్స విగ్నేష్,



ప్రధానోపాధ్యాయులుగా ఎస్. నవీన, ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గౌతమి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం అమ్మదీపూర్ ప్రాథమిక



పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా అశ్విని, మండల విద్యాధికార విగ్నేశ్వర చారి, ప్రధానోపాధ్యాయులుగా అన్యాన్యశ్రీ మంచి ప్రతిభ చూపారు. స్వయం పరిపాలన దినోత్సవం ప్రధానోపాధ్యాయులు దమ్మని మల్లేశం, ఉపాధ్యాయుడు భూపాల్ రెడ్డి పర్యవేక్షించారు.

బీజేపీ ఎంపీ డీకే అరుణ వైఖరి సరైంది కాదు

- **గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్**



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో కలపాలని పార్లమెంట్‌లో మాట్లాడిన బీజేపీ ఎంపీ డీకే అరుణ వైఖరి సరైంది కాదని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున ఎస్టీ జాబితాలో కలపాలని బీజేపీ పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండించారు. బీజేపీ తన రాజకీయ అవసరాల కోసం గతంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు ద్వారా గిరిజన తెగలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టిందన్నారు. మళ్లీ ఇప్పుడు గిరిజన తెగలకు బీసీ కులాల్లోని వాల్మీకి బోయల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న గిరిజన తెగల ప్రజలు,గిరిజన సంఘాలు, గిరిజన మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకించాలని బీజేపీ పార్టీ ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుందన్నారు.

నూతన తహసీల్దారును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- రాయపోల్

రాయపోల్ మండలానికి నూతన తహసీల్దారుగా శ్రీనివాస్ బుధవారం బాధితులు చేపట్టగా మండలంలోని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశామని కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసులు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శేషికాంత్, సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కేరళలో ఈఈఎఫ్ఐ ఆల్ ఇండియా జాతీయ మహా సభలు

నవతెలంగాణ-ములుగు

ఈఈఎఫ్ఐ ఆల్ ఇండియా జాతీయ మహా సభలు కేరళలో మార్చు 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించారు. ఈ మహాసభలు విద్యుత్ ప్రయివేట్ కరణకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పోరాటాలు మరింత ఉధృతం చేయాలని చెప్పేసి తీర్మానం చేశారు. ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్రం నుంచి 15 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం నూతన ఆల్ ఇండియా కమిటీని ఎన్నుకోన్నారు. ఆల్ ఇండియా కమిటీలోకి తెలంగాణ రాష్ట్రం నుంచి ఆలిండియా కార్యదర్శిగా వి.గోవర్ధన్, ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ మెంబర్‌గా ఎన్. స్వామి , ఆల్ ఇండియా కౌన్సిల్ మెంబర్స్‌గా కే.ఈశ్వర రావు, సింగిరెడ్డి చంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికొన్నారు. వీరికి తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర



ఉపాధ్యక్షులు గూంటిపల్లి సదాకర్ ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియచేశారు.

యువజన నాయకుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిన్నకోడూరు

నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అజ్జు యాదవ్ కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం అజ్జు యాదవును కాంగ్రెస్ శ్రేణులు శాలువ కప్పి సన్మానించారు.



కోటి తలంబ్రాల దీక్షలో ఎంఈఓ

నవతెలంగాణ-గజ్వేల్

భద్రాచల సీతారాముల కళ్యాణానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో బుధవారం గజ్వేల్ విద్యాధికారి యెలగందుల కృష్ణ దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను వలిచారు. అనంతరం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కు అందజేసి రామభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ దంపతులను సన్మానించిన సీతారాముల జ్ఞాపికను అందజేశారు.

